

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వరంగల్ రూరల్
20
బుధవారం 2, ఆగస్టు 2017

ఓడీఎఫ్ లక్ష్యం కనుమరుగు

- నర్సంపేట ముందడుగు.. పరకాల వెనకడుగు
- ఉమ్మడి జిల్లాలో నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం
- గడువు ముంచుకొస్తున్నా అధికారులను వదలని మొద్దునిద్ర
- సకాలంలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తవడం కష్టమే..
- బిల్లుల రాక అర్ధాంతరంగా నిలిచిన పనులు



సెంటర్‌స్ప్రెడ్‌లో..



పరకాల పట్టణ వ్యూ

మరో మలుపు

- రూరల్ జిల్లాకు కేంద్రంగా చేయాలి.. లేదంటే భూపాలపల్లి జిల్లాలో కలపాలి
- భవిష్యత్తులో భూపాలపల్లి జిల్లాకు పరకాలే కేంద్రం అవుతుంది..
- వ్యాపారంలో పాత సంబంధాలు
- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు
- స్వార్థంగా రాజకీయ నేతలు
- పరకాల ప్రాంత ప్రజల మనోగతం

2

జిల్లా కేంద్రం, కలెక్టరేట్ ఏర్పాటు అంశాలపై రోజుకో ప్రచారం జిల్లాను కుదిపేస్తోంది. ఇప్పటికే పరకాల, నర్సంపేట, వర్ధన్నపేటలో ఎవరికి వారే తమ ప్రాంతంలోనే కలెక్టరేట్ ఏర్పాటు చేయాలంటూ ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు. మొదటి నుంచి జిల్లా కేంద్రం లేదంటే రెవెన్యూ డివిజన్‌కు పరకాల పట్టుబడుతోంది. ఇవేవీ కుదరని పక్షంలో భూపాలపల్లి జిల్లాలో కలపాలంటూ కొత్తరాగం అందుకుంది. ఇప్పుడిదే అంశం జిల్లాలో చర్చనీయాంశమైంది. భూపాలపల్లిలో కలిస్తే పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొంటున్నారు.

-పరకాల

చీరలొస్తున్నాయ్..

- తెల్లరేషన్ కార్డు మహిళలకు 'బతుకమ్మ' చీరలు
- జిల్లాలో 2.44లక్ష మందికి పంపిణీ
- పరిశ్రమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్‌రంజన్

15

ఆర్టీసీని లాభాల బాట పట్టిస్తాం..

- రాష్ట్రంలోని 96డిపోల్లో లాభాల్లో 40డిపోలు
- రూ.60కోట్లతో ప్రతీ బస్టాండ్‌లో సౌకర్యాలు
- మొక్కలను విరివిగా నాటాలి..
- రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- నర్సంపేటలో భద్రతావనంలో పాల్గొన్న మంత్రి

20



నర్సంపేటలో మొక్కకు నీరు పోస్తున్న మంత్రి



పరకాల.. అన్ని విధాలా అనుకూలం!

■ పరకాల

జిల్లా కేంద్రం, కలెక్టరేట్ ఏర్పాటుపై రోజుకో ప్రచారం జరుగుతుండడంతో.. జిల్లా వాసుల్లో తీవ్ర గందరగోళం నెలకొంటోంది. మొగిలిచర్లలో కలెక్టరేట్ అంటూ వచ్చిన లీకులతో ఒక్కసారి వాతావరణం వేడెక్కిందిం. ఆందోళన నేపథ్యంలో ఆజంజాహి మిల్స్ గ్రౌండ్‌కు సీఎం ఒకే చెప్పినట్టు వార్తలు రావడంతో అందరి దృష్టిఅటుపై పడింది. ఇప్పుడు జిల్లా ఉంటుందా లేదా.. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని కలిసి జిల్లాను ఏర్పాటు చేస్తారా.. లేక లక్ష్మీపురంను విలీనం చేసి చేస్తారా! అన్నది చర్చనీయాంశంగా మారింది. 'తూర్పు'ను విలీనం చేస్తారన్న వార్తల నేపథ్యంలో పరకాలవాసులు వ్యతిరేకిస్తున్నారు. విలీనం తప్పదంటే పరకాలను భూపాలపల్లి జిల్లాలో కలపాలన్న డిమాండ్ పెరుగుతోంది. దీనికి పలు కారణాలను వెల్లడిస్తున్నారు. రూరల్ జిల్లా ఇలాగే ఉంటే పరకాలను జిల్లా కేంద్రం.. లేదంటే రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతున్నారు.

భూపాలపల్లితో మమేకం..

గతంలో తాలూకాగా వెలుగొంది, చారిత్రక నేపథ్యం కలిగిన పరకాలను భూపాలపల్లిలో చేర్చాలని కోరుతున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు పరకాలే అడ్డాగా మారింది. వ్యాపార, వాణిజ్యం రంగంలోనూ అభివృద్ధి చెందుతోంది. జయశంకర్ జిల్లాకు చెందిన మొగుళ్ల పల్లి, చిట్యాల రేగొండ, శాయంపేట మండలాల ప్రజలు నిత్యం అవసరాల నిమిత్తం పరకాలకే వస్తుంటారు.


పరకాల అమరధామం

దీంతోనే ప్రజలు పరకాలను భూపాలపల్లి జిల్లాలో కలపాలని ఉద్యమాలను కొనసాగిస్తున్నారు.

స్థానికులు కావడంతో అర్హత..


పరకాలను భూపాలపల్లి జిల్లాలో కలపడంతో జిల్లా వాసులుగా ప్రజలు మారుతారు. దీంతో జెన్‌కో, సింగరేణిలలో నిరుద్యోగులకు ఉపాధి దొరికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనికి తోడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జెన్‌కో, సింగరేణి మూలంగా వెలువడే దూమ్ముధూళిలతో ఉద్యోగులు ఎక్కువగా పరకాలను కేంద్రంగా ఏర్పాటు చేసుకొని నివాసముంటున్నారు. ప్రజలకు కావాల్సిన అన్నిరకాల వసతులు ఇక్కడే ఉండడంతో కుటుంబాలతో అద్దెకు ఉంటూ ఉద్యోగ సమయంలో భూపాలపల్లికి వెళ్లివస్తున్నారు. దీంతోపాటు ప్రభుత్వ స్థలాలు ఎక్కువగా ఉండడం మూలంగా జిల్లా కేంద్రానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడే వెలువడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గతంలో ఉన్న కోర్టు కార్యాలయాన్ని జయశంకర్ జిల్లా కోర్టుగా పరకాలలోనే కొనసాగుతుంది. అన్ని రకాలుగా ప్రజలు పట్టణంలోనే నివాసం ఉంటూ ఉద్యోగరీత్యా జెన్‌కో, సింగరేణి పనులకు భూపాలపల్లికి వెళ్లవలసి వస్తోంది.

స్వార్థ రాజకీయాలే అడ్డు..

పరకాలను జయశంకర్ జిల్లా భూపాలపల్లిలో కలిపేందుకు అటు భూపాలపల్లి ఇటు పరకాల ప్రజలకు ఇష్టమైనప్పటికి పాలకులు కష్టంగానే వ్యవహరిస్తున్నారు. రాబోయే రోజుల్లో తమ పరిపాలనకు పరకాలకు చెందిన నాయకులు అడ్డు పడుతారనే ముందస్తు ఆలోచనతో భూపాలపల్లి ఎమ్మెల్యే కొంతమేరకు అంగీకారం తెలిపేందుకు నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. పరకాల అభివృద్ధిపై దృష్టిసారించకుండా పాలకులు ఎక్కువగా తమ రాజకీయాలకే ప్రాధాన్యతను ఇస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ టికెట్ తమకే రావాలని తిరిగి పదవులను దక్కించుకోవాలని ఆశిస్తున్నారు. పరకాలను భూపాలపల్లిలో కలిపితే పరకాలకు చెందిన నాయకులు భూపాలపల్లి జిల్లాలో పెత్తనాలు చేస్తారని ముందస్తు ఆలోచనతో పరకాలను వద్దని అనుకుంటున్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలను భూపాలపల్లి జిల్లాలో కలిపేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఇటీవల చెప్పారు. కానీ, భూపాలపల్లికి చెందిన పాలకులు పరకాలను తమలో కలుపుకోవడానికి నిరాకరిస్తున్నారు. ప్రజల ముందు ఉపన్యాసాల సమయంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెపుతూనే మరోవైపు తాము చేసే పని తాము చేస్తున్నారు.

ఉద్యోగ అవకాశాలు ఎక్కువ..


రాజేశ్వర్‌రావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు



జయశంకర్ జిల్లాలో పరకాలను చేర్చితే ఉద్యోగ అవకాశాలు పట్టణవాసులకు కలుగుతాయి. ఎన్నో వందల ఉద్యోగాలు ఉన్న జెన్‌కో, సింగరేణిలలో ప్రభుత్వ పరంగా ఉద్యోగాలను సంపాదించుకోవచ్చు. పట్టణంలో వ్యాపారాలు పెరుగుతాయి. దీంతో కొద్దోగొప్పో నిరుద్యోగత తగ్గే అవకాశాలున్నాయి.

స్వార్థ రాజకీయాలే కారణం..

సిరంగి సంతోష్‌కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



స్వార్థ రాజకీయాలతోనే పరకాల అభివృద్ధికి నోచుకోవడం లేదు. పాలకుల కుటుంబాలబాగుకోసం చూసుకుంటే ఎన్నో కుటుంబాలకు అన్యాయం చేసిన వారవుతున్నారు. పరకాల ప్రాంతంలోనే ఎక్కువగా ఉద్యోగులుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా పుంజుకునే అవకాశముంది.

భూపాలపల్లిలో పరకాలను కలపాలి..

నక్క చిరంజీవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి



భూపాలపల్లిలో పరకాలను కలపడంతో ప్రజలు ఒకే కుటుంబం వారిలా మెదులుతారు. వ్యాపార, వాణిజ్యాల్లో ఎన్నో సంవత్సరాలుగా సత్సంబంధాలు భూపాలపల్లి జిల్లాలోని శాయంపేట, చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ మండలాల ప్రజలతో కొనసాగుతున్నాయి. పరకాలను వేరు చేయడం వలన మండల కేంద్రంగా కూడా కాకుండా గ్రామీణ ప్రాంతంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పోరాటాల పురిటిగడ్డ పరకాలకు న్యాయం చేయాలి.

'పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

సంగెం : పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ కందకట్ల కళావతి కోరారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ పేదకుటుంబాల కోసం పలుసంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అందరిని మన్న నలను పొందుతున్నదని చెప్పారు. ఇందులో భాగంగా ప్రభుత్వబడుల మనుడగకుగాను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా దుస్తులు, పుస్తకాలు అందిస్తూ విద్యను ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లికాంబ, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీందర్, పులి ప్రభాకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

మామునూరు ఏసీపీ శోభన్‌కుమార్

గీసుగొండ : సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మామునూరు ఏసీపీ శోభన్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని మచ్చాపురం గ్రామంలోని పాఠశాలలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఏసీపీ శోభన్‌కుమార్ పాల్గొని, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కవిత, ఎస్సై రామకృష్ణ, నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రజాక్, యంగ్ ఇండియా యూత్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండకు భారీగా తరలిన ఆటోలు

సంగెం : హన్మకొండలో జరిగే ఆటో యూనియన్ సదస్సుకు మండలంలోని పలు గ్రామాల నుంచి భారీస్థాయిలో ఆటోలు తరలివెళ్లాయి, మంగళవారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ నాయకుడు వాసం సాంబయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటో యూనియన్ ఏర్పడినప్పటి నుంచి డ్రైవర్లు ఒక్కతాటిమీద ఉంటు వస్తున్నారని చెప్పారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఆటోలు తరలివెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవ, నర్సింహ, రవి, శివ, సదానందం, వాసం సతీస్, సుధీర్, వినోద్, వీరన్న, సాంబరాజు, గణేష్, రవి పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న యూనియన్ నాయకులు

ఆ సర్పంచ్‌ల చెక్‌పవర్ రద్దు చేయాలి

• పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్‌రావు

రాయపర్తి : గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు జాప్యం చేస్తున్న సర్పంచ్‌ల చెక్‌పవర్‌ను రద్దు చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. రాయపర్తి మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి సంయుక్తంగా అధికారులు, ప్రజాప్రతినిదులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో శ్మశానవాటిక కేటాయించినప్పటికీ పనులను ప్రారంభించలేదని అన్నారు. స్థల సేకరణలో రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. పాఠశాలల్లో మూత్రశాలలు, వంటగదులు, డంపింగ్ యార్డులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మండలంలో ఉపాధి హామీ పథకం నిధులతో 8 గ్రామపంచాయతీలకు భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో 400డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం సర్పంచ్‌లు, అధికారులు స్థలం సేకరించి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. మైలారం రిజర్వాయర్‌ను పెంచే ఆలోచనలో ఉన్నామని, దానికింద ఉన్న పాత మొరిపిరాల గ్రామప్రజలు ఖాళీచేసే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం అక్కడ ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని కోరారు.

ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సకాలంలో రావనే అపోహకు గురికావద్దని, ప్రతీ ఒక్కరు సమయానికి పనిపూర్తి చేసినట్లయితే బిల్లుల చెల్లింపులుత్వరగా జరుగుతాయని కలెక్టర్ అన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో పీడీ శేఖర్ రెడ్డి, ఆర్డీవో మహేందర్‌జీ, ఎంపీపీ గుగులోతు విజ యనామనాయక్,జడ్పీటీసీ వంగాల యాకమ్మ నర్సయ్య, తహసీల్దార్ వాసం రాంమూర్తి, ఎంపీడీవో మోజెస్, పీఆర్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, ఏఎంసీ వైస్ ఛైర్మన్ నయీం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాజీపేటలో రెవెన్యూ గ్రామసభ

పరకాల రూరల్ : పరకాల మండలంలోని రాజీపేట గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ పోరిక హరికృష్ణ పాల్గొని ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు మండలంలోని రాజీపేటను పైలట్ రెవన్యూ గ్రామంగా ఎంపిక చేశామని.. గ్రామంలోని రైతులకు భూ సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. గ్రామంలో భూ సంబంధించిన సమస్యలపై 47మంది రైతులు దరఖాస్తు సమర్పించినట్లు ఆ దరఖాస్తుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ఐ సంపత్‌కుమార్, వీఆర్‌వోలు మోహన్, కుమారస్వామి, రమేష్, వీఆర్‌ఏ రవీందర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం

శాయంపేట : మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మంగళవారం మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణా రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. పెద్దకోడెపాకలో కోగిల సుగుణ, పోశాలు, కాట్రపల్లిలో పెరుమాండ్ల కొంరమ్మ, ఆరెపల్లెలో మాగాలగాని రాజు కుటుంబాలను పరామర్శించి రూ.2వేల చొప్పుల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్, నాయకులు దైనంపెల్లి హరీష్, కోగిల తిరుపతి, రఘుసింగ్, మారపెల్లి నందం, దుంపల రంగారెడ్డి పాల్గొన్నారు.

ఆస్తి కోసం కన్న తండ్రినే చంపేశాడు



నిందితుల అరెస్ట్ చూపుతున్న ఏసీపీ, సీఐలు

రూ.4లక్షలకు హత్యకు ఒప్పందం

నిందితులను పట్టించిన సెల్, సిమ్‌కార్డు

వర్ధన్నపేట: విలాసాలకు అలవాటు పడి కన్నతండ్రినే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించిన మిస్టరీని వర్ధన్నపేట పోలీసులు ఛేదించారు. ముగ్గురు నిందితులు వల్లెపురాజు, ఒర్సు గణేష్, న్యాలం శ్రీకాంత్‌లను మంగళవారం అదుపులోకి తీసుకుని విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టారు. ఏసీపీ దుర్గయ్యయాదవ్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.

కాంట్రాక్టరుగా పనిచేస్తున్న కొమురయ్యకు ఇద్దరు భార్యలున్నారు. రెండో భార్య కుమారుడు వల్లెపు రాజు తండ్రి ఆస్తి తనకు దక్కదేమోనని భావించి, ఎలాగైనా ఆస్తి దక్కించుకోవాలని పథకం వేశాడు. వరుసకు బావమరిది అయిన ఒర్సు గణేష్, ఆటో డ్రైవర్ న్యాలం శ్రీకాంత్‌తో కొమురయ్యను హత్య చేసేందుకు రూ.4 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో జూలై 4న కాంట్రాక్టు పనుల నిమిత్తం కొమురయ్య పర్వతగిరి మండలంలో చేపట్టిన మిషన్ భగీరథ పనులు పర్యవేక్షించడానికి కారులో వెళుతున్నాడనే సమాచారం తెలుసుకున్నారు. హన్మకొండ నుంచి ఆటోలో ముగ్గురు నిందితులు బయలుదేరారు. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లిలో రాజును దింపేసి వారు పర్వతగిరి వైపు వెళ్లారు. వడ్లకొండ సమీపంలో కొమురయ్య కారు టైరుపంక్చర్ కావడంతో వరుసకు అల్లుడైన గణేష్ ఆటో దిగి టైరును మార్చడానికి సహకరించాడు. కొమురయ్య ఎక్కడకు వెళ్తున్నావని గణేష్‌ను అడగగా పర్వతగిరిలో వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్తున్నానని చెప్పారు. సాయంత్రమైంది రేపు వచ్చి చూసుకుందామని చెప్పడంతో ఇరువురు కారులో హన్మకొండకు బయలుదేరారు. కారు ఉప్పరపల్లిని సమీపిస్తుండగా శ్రీకాంత్ చేయి ఊపి కారు ఆపాడు. ఏమి తెలియనట్లు గణేష్ తన స్నేహితుడి ఆటో రిపేరులో ఉందని తమతో తీసుకు వెళదామని చెప్పడంతో కొమురయ్య సమ్మతించాడు. కొద్దిదూరం వెళ్లే సరికి గణేష్ మలవిసర్జనకు వెళ్లాలని కారు ఆపాల్సిందిగా కోరడంతో కొమురయ్య కారును నిలిపివేశాడు. వెంటనే వెనుక సీటులో కూర్చున్న గణేష్ తువ్వాలతో కొమురయ్య మెడకు ఉరి బిగించగా, ముందు భాగంలో కూర్చున్న శ్రీకాంత్, అక్కడే ఉన్న రాజు కాళ్లు, చేతులు అదిమిపట్టి నోరు మూసి హత్య చేశారు.

సహజమరణంగా చిత్రీకరించే యత్నం..

అందరిని నమ్మించడానికి మృతదేహాన్ని అక్కడే ఉంచి, అక్కడ ఎలాంటి ఆధారాలు లేకుండా చేశారు. ఉదయం కారులో మృతదేహం ఉండడాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కొమురయ్యకు గతంలో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలు జరగడంతో దాంతోనే మృతిచెందాడని భావించారు. మృతుడి మొదటి భార్య తన భర్త వద్ద నగదు, సెల్‌ఫోన్ లేకపోవడాన్ని గ్రహించి హత్యగా భావించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసునమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ విచారణలో సెల్‌ఫోన్, సిమ్‌కార్డును పోలీసులు అబ్జర్వేషన్‌లో ఉంచడంతో ఈ కేసును ఛేదించగలిగారు. మంగళవారం ఈ ముగ్గురు ఉప్పరపల్లి క్రాస్‌రోడ్ వద్ద అనుమానాస్పదంగా ఉండడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఆ నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరిని మంగళవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు.

బిస్కెట్ ఆశచూపి పట్టీలు అపహరణ

నెక్కొండ: రెండో తరగతి చదువుతున్న బాలిక వెండి పట్టీలను అపహరించిన సంఘటన మంగళవారం మండలంలో జరిగింది. ఈ విషయాన్ని బాలిక తండ్రి మహమ్మద్ రహీం పాషా పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం పాఠశాలకు వచ్చిన అపరిచిత మహిళ బాలికకు మాయమాటలు చెప్పి పాఠశాల నుంచి బయటకు తీసుకు వెళ్లింది. రెండు బిస్కెట్లు పాపకు ఇచ్చి పది తులాల వెండి పట్టీలను అపహరించుకుపోయిందని తెలిపారు. పాపను అపహరించుకుపోతే పరిస్థితి ఏమిటంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

నర్సంపేట: గ్రామాల సంపూర్ణ అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. మహిళలందరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేరేలా గ్రామ మహిళా సంఘాల సహాయకులు(వీవోఏ), అధ్యక్షు(వీవో)లు కృషి చేయాలని ఆయన తెలిపారు. పట్టణంలోని జీఆర్ గార్డెన్‌లో మంగళవారం వీవోఏ, వీవోలకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన పీడీ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి రుణాలపై మహిళలకు సరైన అవగాహన కల్పించడంలో వీవోలు, వీవోఏలు విఫలమవుతున్నారన్నారు. గ్రామ సంఘాల్లోని ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు తప్పని సరిగా ఉండాలని, ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్‌రోల్‌మెంట్ సెంటర్‌కు పంపించాలన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వీవో, వీవోఏలు ఇప్పటి నుంచే అర్హులైన వారిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో స్త్రీ నిధి డీజీఎం శ్రీనివాస్, ఏరియా కోఆర్డినేటర్లు అంజనీదేవి, దయాకర్, పృథ్వీరాజ్, నళినినారాయణ్, అనిత, నవేంద్ర, శ్రీనివాస్ ఏజీఎం అరుణ్‌సింగ్, సురేష్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

నల్లబెల్లి: మానసిక పరిస్థితి బాగాలేనందున 32 ఏళ్ల యువకుడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మండలంలో జరిగింది. ఎస్సై రాజమౌళి కథనం ప్రకారం.. బోల్లోనిపల్లె గ్రామంలో పోలుదాసరి రాజేంద్రప్రసాద్ (32)మానసిక స్థితి చాలా రోజులనుంచి సరిగా లేదు. కుటుంబసభ్యులు వరంగల్‌లోని మానసిక వికాస కేంద్రంలో చికిత్సలు జరిపిస్తున్నారు. ఇదిలా ఉంటే సోమవారం మధ్యాహ్నం వ్యవసాయ బావి వద్ద క్రిమిసంహారక మందు తాగి, మోటారు సైకిల్‌పై ఇంటికి వస్తూ గ్రామ శివారులో పడిపోయాడు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



తిరుపతి(ఫైల్)

శాయంపేట: అప్పుల బాధ తాళలేక ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శాయంపేట మండలం గంగిరేణిగూడెం గ్రామంలో మంగళవారం జరిగింది. ఎస్సై నరేష్‌కుమార్ కథనం ప్రకారం.... గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన కత్తుల తిరుపతి(28) తనకున్న ఎకరం భూమితో పాటు గత ఏడాది మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి పంటను సాగు చేయగా దిగుబడి సరిగ్గా రాకమార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక దిక్కుతోచని స్థితిలో అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేనన్న మనస్తాపంతో సోమవారం ఇంట్లో ఎవరూ లేని క్రమంలో పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించి ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడని ఎస్సై పేర్కొన్నారు. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

అనుమతిలేని ఎరువులు స్వాధీనం, గోదాం సీజ్

పరకాల రూరల్ : మండలంలోని పోచారం గ్రామంలో ఒక ఇంటిలో నిల్వ ఉంచిన సుమారు 1,86,240 విలువగల 370 ఎరువుల బస్తాలను స్వాధీనం చేసుకొని ఎరువులను సీజ్ చేసినట్లు పరకాల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు తెలిపారు. 140 కిలోల మైక్రో న్యూట్రియంట్స్ రైతుల సమక్షంలో పంచనామా నిర్వహించి సీజ్ చేసినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన నీరటి నాగరాజు కొద్ది రోజులుగా ఎరువులను అక్రమంగా నిలువచేస్తూ రైతులకు విక్రయిస్తున్నాడని తెలిసింది. ఈ సందర్భంగా ఏవోనాగరాజు మాట్లాడుతూ రైతులు దళారుల మాటలు నమ్మి ఎరువులను కొనుగోలు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



ఎరువులను స్వాధీనం చేసుకుంటున్న ఏవో నాగరాజు

నేడు టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా

నర్సంపేట : నర్సంపేటలో జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి నాయకత్వంలో టీడపీ శ్రేణులు నర్సంపేటలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఎదుట ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ధర్నా నిర్వహిస్తున్నట్లు టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎర్ర యాకుబ్‌రెడ్డి, వేముల బొందయ్యగౌడ్ తెలిపారు. నర్సంపేటలో జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టీడీపీ చేపట్టిన ధర్నాకు జేఏసీ, అఖిల పక్షం నాయకులు వివిధ సంఘాలు, సంఘీభావం తెలపాలని వారు కోరారు.

దుస్తుల పంపిణీ

నెక్కొండ : స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రయోగాత్మక విద్యతోపాటు, అన్ని వసతుల కల్పన కల్పిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విక్టోరియా, జడ్పీకో-ఆప్షన్ సభ్యురాలు నుస్రత్‌తస్వీర్, ఎంఈవో రత్నమాల, ఉపాధ్యాయులు యాకయ్య, శ్రవణ్‌కుమార్, రవీంద్రనాథ్, సురేష్, పుండరీకం, వాగ్యానాయక్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్ష

చెన్నారావుపేట : మండల పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలను చే పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జా తీయ అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మా ట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను చేపట్టి చట్టబద్ధతను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అల్వాల శ్రీనివాస్, మండల ఇన్‌చార్జి యోసోబ్, జిల్లా కార్యదర్శి కవిత, నర్సింగరావు, యాకయ్య, సునిల్, సదానందం, యాకయ్య పాల్గొన్నారు.

'రైతులు పట్టాలు పొందడానికే గ్రామ సభలు'

దుగ్గొండి : రైతులు ఉచితంగా సాదాబైనామా పట్టాలు పొందడానికి గ్రామాల్లో సభలు నిర్వహించి పంపిణీ చేయడం జరుగుతుందని ఆర్ఐ సాయికృష్ణ అన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో మంగళవారం సర్పంచ్ సుమలత అధ్యక్షతన సభ ఏర్పాటు చేసి రైతులకు 12 పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయికృష్ణ వీఆర్‌వో తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

చైర్మన్‌కు సమస్యల స్వాగతం

అర్ధాంతరంగా నిలిచిన నగరపంచాయతీ భవనం

వాటర్ ట్యాంకులకు మేన్ కనెక్షన్ ఇస్తే ప్రజలకు డీఫ్లోరైడ్ నీరు

అధ్వానంగా డెయినేజీలు, అంతర్గత రోడ్లు



అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనం (ఇన్‌సెట్)లో చైర్మన్ నాగెల్లి



కంకర తేలి అధ్వానంగా ఉన్న కేశవవీధి నుంచి మార్కెట్‌కు వెళ్లే రోడ్డు

నర్సంపేట : నర్సంపేట నగరపంచాయతీ చైర్మన్‌గా ఎన్నికైన నాగెల్లి వెంకటనారాయణ గౌడ్‌కు పట్టణంలోని అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. నిన్నమొన్నటి దాకా తాను గెలిచిన 8వ వార్డు సమస్యలపైనే దృష్టి కేంద్రీకరించిన నాగెల్లికి పట్టణంలోని 20 వార్డుల సమస్యలను గుర్తించి పరిష్కరించే బాధ్యత పెరిగింది. ఆరేళ్ళ క్రితం నుంచి అర్థాంతరంగా నిలిచిపోయిన నగరపంచాయతీ భవన నిర్మాణ పనులను గడువు(సెపెంటబర్) లోగా పూర్తి చేయించాల్సిన బాధ్యత చైర్మన్‌పై ఉంది. 2012లో నగరపంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ: 50లక్షలను మంజూరు చేసింది. సదురు కాంట్రాక్టర్ పిల్లర్లు వేసి నిర్మాణాన్ని నిలిపివేశారు. నిలిచిన భవననిర్మాణ పనులను ప్రారంభించడానికి మూడు నెలల క్రితం తిరిగి రూ: 35 లక్షలను కేటాయించారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ ఇసుక కుప్పలు పోసి నిర్మాణ పనులను నేటికి ప్రారంభించలేదు. దీంతో మరో రెండు నెలల్లో గడువులోగా పనులు పూర్తవుతాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అర్ధాంతరంగా నిలిచిపోయిన భవననిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత చైర్మన్‌పై ఎంతగానో ఉంది.

పనిచేయని రెండు ఫిల్టర్ బెడ్‌లు

పట్టణ ప్రజలు ప్రతీ ఏటా తాగునీటి కోసం పడరానిపాట్లు పడుతున్నారు. రెండు ఫిల్టర్ బెడ్‌లు పనిచేయక కులాయిల ద్వారా మురికి నీరే సరఫరా అవుతోంది. చాలా మంది ఈ నీటిని ఇంటి అవసరాలకే వాడుకుంటుండగా పేదలు గత్యంతరం లేక ఆ నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. పట్టణంలోని బాలుర హైస్కూల్ ఆవరణలో, అంబేద్కర్ సెంటర్ సమీపంలోని మోడల్(బొందబడి) స్కూల్ ఆవరణలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన వాటర్ ట్యాంకులు అలంకారప్రాయంగా మారాయి. కులాయిల ద్వారా సరఫరా అవుతున్న కలుషిత నీటిని తాగలేక పోతున్న పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను గుర్తించి బాలుర, మోడల్‌స్కూల్ ఆవరణలోని వాటర్ ట్యాంకుల నుంచి మేన్‌లైన్‌కు పైపులైన్ వేసే చర్యలు తీసుకుంటే డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు నీటిని కులాయిల ద్వారా సరఫరా చేసేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఇందుకు చైర్మన్ కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

శిథిలావస్థలో రోడ్లు, డ్రెయినేజీలు

పట్టణంలోని 20వార్డుల్లో కొన్నేళ్ల క్రితం నిర్మించిన అంతర్గత రోడ్లు అధ్వాన స్థితికి దిగజారాయి. కంకర తేలి పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీధుల్లోని డ్రెయినేజీలు శిథిలాస్థకు చేరుకున్నాయి. మరమ్మతులు చేపట్టడంతో పాటు పారిశుధ్య పనులు జరిగేలా చూడాల్సిన అవసరం చైర్మన్‌పై ఎంతగానో ఉంది.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు : ఆర్డీవో

నర్సంపేట టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని పని చేసినన్ని రోజులు ప్రజలకు సేవలందించి గుర్తింపును పొందాలని ఆర్డీవో రవి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుడు నునావత్ కోబాల్‌సింగ్ పదవీ విరమణ సన్మాన సభ మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా తీర్చిదిద్దాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం కోబాల్‌సింగ్‌ను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి, వైస్‌ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులను మంజూరు చేయిస్తా : ఎమ్మెల్యే



లెంకాలపల్లి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నల్లబెల్లి : పాఠశాలలో అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లెంకాలపల్లిలో రూ. 5లక్షల నిధులతో చేపట్టిన సీసీ.రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో 7తరగతులకు 5గదులు మాత్రమే ఉన్నాయని, తరగతులను చెట్ల కింద, వరండాలో నిర్వహించాల్సి వస్తుందని, ప్రహరీ లేక పశువులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. వంటగది శిథిలావస్థకు చేరి వర్షం పడితే నీరు గదిలో కురుస్తుందని తెలిపారు. దీనిపై ఆయన స్పందిస్తూ పాఠశాలలో అదనపు గదులు, ప్రహరీ, వంటగది నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని, లేనిచో తన సీడీఎఫ్ నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్, మేగ్యానాయక్, ఉపేందర్‌రెడ్డి, రఘుపతి, రాజక్క, కుమార్, కార్తీక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన 'పెద్ద చెరువు'

వృథాగా పోతున్న సాగునీరు

ఆందోళనలో ఆయకట్టు రైతులు



మత్తడి వద్ద వృథాగా పోతున్న సాగునీరును చూపుతున్న రైతులు

చెన్నారావుపేట : మండలంలోని అతి పెద్ద చెరవుల్లో ఒక్కటైనా గురిజాల పెద్ద చెరువు మత్తడి శిథిలావస్థకు చేరుకొని సాగునీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఆయకట్టు కింద 600 ఎకరాలను రైతులు సాగు చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు పూర్తి స్థాయిలో నిండింది. చెరువుకు ఎలాంటి మరమతు పనులు చేపట్టక పోవటంతో చెరువుకు ఉన్న 3 తూములు, మత్తడితో పాటు కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అలాగే కట్టపైన రైతులు వెళ్లకుండా ముళ్ల పొదలు అల్లుకున్నాయి. తూము వద్దకు వెళ్ల లేక పోతున్నారు. చిన్న చిన్న చెరువులను, కుంటలను మిషన్ కాకతీయ ద్వారా అభివృద్ధి చేస్తున్న అధికారులు, పాలకులు పెద్ద చెరువుకు ఎలాంటి నిధులు కేటాయించక పోవటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువును అభివృద్ధి చేయాలని రైతులు దగ్గుల సమ్మయ్య, గాలి నర్సయ్య, శీలం కట్టయ్య, మిట్టపెల్లి సురేందర్, బోళ్ల రాజు, మందకుమార్, గాలి బాలరాజు, రాకేష్ కోరుతున్నారు. చెరువు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని రైతులు కోరుతున్నారు.

మత్తడికి, తూములకు మరమ్మతులు చేపట్టాలి : గాదే సాంబయ్య, గురిజాల రైతు



చెరువు కింద ఆయకట్టు ఎక్కువగా ఉన్నా ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. మత్తడి, తూములకు మరమ్మతు పనులు చేపట్టాలి. పలు మార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవటం లేదు. పాలకులు చొరవ తీసుకొని చెరువు అభివృద్ధికి నిధులను కేటాయించి మరమ్మతులు చేపట్టాలి.

వెంకటాపురంలో ట్రై సైకిల్స్ ప్రారంభం

దుగ్గొండి : మండలంలోని వెంకటాపురంలో పారుశుధ్య పనుల కోసం మంజూరైన ట్రై సైకిల్లను ఎంపీడీవో భాస్కర్, వైస్‌ఎంపీపీ ఊరటి మహిపాల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి మూడు ట్రై సైకిళ్లు మంజూరయ్యాయన్నారు. ప్రతీ రోజు గ్రామంలోని ప్రధాన వీధుల్లో పేరుకుపోయిన చెత్తను సేకరించడానికి ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమరాజు, ఉపసర్పంచ్ సుధాకర్ పాల్గొన్నారు.



ట్రై సైకిళ్లను ప్రారంభిస్తున్న ఎంపీడీవో, వైస్‌ఎంపీపీ

ఆంధ్రజ్యోతి 5 వర్ధన్నపేట నర్సంపేట ZONE
బుధవారం 2 ఆగస్టు 2017
●వరంగల్ రూరల్

'జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి'

రాయపర్తి : జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని 10న విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అనురాధ అన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశకార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గ్రామాల్లో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విద్యారెడ్డి, శ్రీదేవి, సీహెచ్‌వో నెహ్రూచందనాయక్, సూపర్‌వైజర్ భీము నాయక్, విజయలక్ష్మి, ఏపీఎంవో దేవ్‌సింగ్, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం



నర్సంపేటలో ఆటో ర్యాలీని ప్రారంభిస్తున్న పెద్ది



ర్యాలీ సందర్భంగా నినాదాలు చేస్తున్న ఆటోయూనియన్ నాయకులు

నర్సంపేట : వరంగల్‌లో జరిగే ఆర్టీసీ డ్రైవర్ల సభకు తరలివెళ్లే ఆటో ర్యాలీని నర్సంపేట్‌లో మంగళవారం సివిల్ సప్లయీ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆటో డ్రైవర్లు, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు నర్సయ్య, గుంటి కిషన్, మండల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, శ్రీనివాస్, కుమారస్వామి, రమాదేవి, టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా ఇన్‌చార్జి యువరాజ్, ఆటో యూనియన్ నాయకులు కందికొండ శ్రీనివాస్, గణేష్, నర్సయ్య, వినోద్ పాల్గొన్నారు.

నెక్కొండలో...

నెక్కొండ : ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటో ర్యాలీని మంగళవారం ఎంపీపీ గటిక అజయ్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మిథున్, సాయన్న, నవత ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మోడెం సురేష్, ఆటో డ్రైవర్లు శ్రీనివాస్, రాజు సత్యం, రాము, వాగ్యా, విజయ్ పాల్గొన్నారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి : మండలకేంద్రం నుంచి ఆటో యూనియన్ బహిరంగ సభకు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, ఆటోల్లో తరలివెళ్లారు. వారిలో జంగిలి రవి, ఆవునూరి రవి, కిశోర్, శ్రీను, సురేష్, దేవేందర్, రాజేందర్, వెంకన్న, సాంబయ్య, రమేష్, నారాయణ్ సింగ్, నరేష్ తదితరులు ఉన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లు శివాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండీ బాషా, స్వామి, శోభన్‌గౌడ్, సంపత్, భిక్షపతి, కర్ణాకర్ పాల్గొన్నారు.

పర్వతగిరిలో...

పర్వతగిరి : మండలకేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన ఆటో యూనియన్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధానకూడలి నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దకు నిర్వహించిన ర్యాలీని ఆటోయూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎడుదొడ్ల జితేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు సతీష్‌కుమార్, వెంకటేశ్వర్లు, వేణు, రవి, రమేష్, రాజు, హచ్చ, శ్రీనివాస్, లక్ష్మణ్, మధు, రఘు పాల్గొన్నారు.

'భూ నిర్వాసితులకు సౌకర్యాలు కల్పించాలి'


డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న ఆర్డీవో మహేందర్‌జీ

రాయపర్తి : మండలంలోని మైలారం రిజర్వాయర్ ముంపు భూనిర్వాసితులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆర్డీవో మహేందర్‌జీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని మొరిపిరాల విద్యానగర్ తండా ఆర్ఎన్ఆర్ గృహ సముదాయాలను సందర్శించి అంతర్గత రోడ్ల పరిస్థితిని ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ నిర్వాసితులకు విద్య, వైద్యపరంగా అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మైలారంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ రాంమూర్తి, ఆర్ఐ కిరణ్‌కుమారి, వీఆర్వో వాసు, యాకయ్య ఉన్నారు.

'తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం'

పర్వతగిరి : తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరమని డిప్యూటీ డీఎంవో స్వరూప అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తల్లి పాలతోనే బిడ్డలు ఆరోగ్యంగా పెరుగుతారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల ప్రాశస్త్యాన్ని తల్లులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో మల్లయ్య, ఆర్‌బీఎస్‌కె కోఆర్డినేటర్ మహేందర్, వైద్యాధికారి ప్రశాంతి, హెచ్ఈవో సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పీఈటీ సోమన్నకు అవార్డు

వర్ధన్నపేట : మండలంలోని ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న గుగులోత్ సోమన్న ప్రతిభ, సేవా దృక్పథాన్ని గుర్తించి మదర్‌థెరిసా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు సోమవారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో నంది అవార్డు గ్రహీత పిచ్చయ్య చేతుల మీదుగా గురుబ్రహ్మ రాష్ట్రస్థాయి అవార్డు-2017 అందుకున్నారు.

'అనుమతి లేని బోర్లను నియంత్రించాలి'

పర్వతగిరి : మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అనుమతి లేకుండా వేస్తున్న బోర్లను నియంత్రించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఐలపాక సోమేశ్వర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా బోర్లు వేయడం వల్ల భూగర్భజలాలు ఇంకిపోవడమే గాక భవిష్యత్ తరాలకు నీరు అందకుండాపోయే ప్రమాదముందన్నారు. ఈకార్యక్రమంలో మాసాని రమేష్, బొట్ల భాస్కర్, పట్టణ అధ్యక్షుడు జిల్లా ధర్మయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బెంచీల బహూకరణ

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఆర్ఐ బోయినపల్లి సోమేశ్వర్ అనే దాత మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి చేతుల మీదుగా 20బెంచీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్, ఎంఈవో పర్వేజ్, హెచ్ఎం మాధురి, ఎస్ఎంసీ చైర్మన్ సీఆర్‌పీ పాల్గొన్నారు.

'నిబంధనల ప్రకారమే మిషన్‌భగీరథ పైపులైన్‌ల నిర్మాణం'

ఖానాపురం : ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మిషన్‌భగీరథ పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నట్లు మిషన్‌భగీరథ ఎస్ఈ రత్నం తెలిపారు. మండలకేంద్రంలో ఎన్‌హెచ్‌సమీపంలోని పాత మసీద్ మిషన్‌భగీరథ పైపులైన్ల నిర్మాణానికి అడ్డుగా ఉండటంతో ఇంజనీరింగ్ అధికారులు, ఆర్డీవో రవితో పాటు రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మండల కేంద్రంలోని మజీద్ స్థలం మిషన్‌భగీరథ పైపులైన్ కొరకై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు శ్రీనివాసరావు, సతీష్, శివ, కవిత, తహసీల్దార్ రజిని, ఎంఆర్ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రామాలయం, శివాలయం నిర్మాణానికి భూమిపూజ

పర్వతగిరి : మండలంలోని చౌటపెల్లిలో బుధవారం రామాలయం, శివాలయం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక కమిటీ తెలిపింది. భూమిపూజలో పాల్గొనేందుకు వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు అరూరి రమేష్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీజేపీ నాయకుడు తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు హాజరుకానున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

లాండ్రీషాపు నూతన కమిటీ ఎన్నిక

నెక్కొండ : మండల లాండ్రిషాపు నూతన కమిటీ అధ్యక్షుడిగా రామారపు గౌరయ్య, ఉపాధ్యక్షులుగా మునుకుంట్ల వెంకటేశ్వర్లు, పొట్లపెల్లి వీరస్వామి, కార్యదర్శి రామారపు భద్రయ్య, ఆడిటర్‌గా రామారపు వీరస్వామి, పైండ్ల కుమార్, యాకయ్య, సభ్యులు రాము, శ్రీమాన్‌నారాయణ, నరేష్, రామస్వామిని మంగళవారం మండలకేంద్రంలో ఎన్నుకున్నారు.

గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ



ఖానాపురం : గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఖానాపురం మండల కేంద్రానికి చెందిన నల్లగుంట్ల రామకృష్ణ ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యస్‌కే యాకుబ్‌పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా నర్సంపేట మండలం లక్నెపల్లికి చెందిన లింగాల మాధవశంకర్ ఎన్నికైనట్లు తెలిపారు.

తండ్రీకొడుకుల ఆత్మహత్యాయత్నం, చికిత్స పొందుతూ తండ్రి మృతి

ఖానాపురం : మండలంలోని మనుబోతులగడ్డ శివారు బండమీదిమామిడితండాలో బోడ నారాయణ(40), బోడ భరత్(18) ఇద్దరు తండ్రీ కొడుకులు ఆర్థిక ఇబ్బందులతో సోమవారం పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకున్నారు. నర్సంపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నారాయణ మంగళవారం మృతి చెందాడు.

పది మండలాలతో నర్సంపేటలో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలి

విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్


జేఏసీ, అఖిల పక్షం సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వర్

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు గూడూరు, కొత్తగూడ, గంగారం, పర్వతగిరి మండలాలను కలిపి నర్సంపేటలో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ డిమాండ్ చేశారు. నర్సంపేటలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం జేఏసీ అఖిల పక్షం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు యాకుబ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొందయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి స్వామి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శాంతికుమార్, షేక్ జావీద్, సంజయ్‌కుమార్, లక్ష్మయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో...

ఖానాపురం : ఖానాపురం మండలాన్ని వరంగల్ జిల్లాలోనే కొనసాగించాలని ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడానేజ రూరల్ జిల్లాను రద్దు చేసి ఖానాపురం మండలాన్ని మహబూబాబాద్ జిల్లాలో విలీనం చేస్తారనే ప్రచారం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తన ఆలోచనను వెంటనే విరమించుకోవాలని లేకుంటే ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరిబాబు పాల్గొన్నారు.

ఆజంజాహి మిల్లుకు న్యాయపరమైన చిక్కులు

వర్ధన్నపేట : వరంగల్ రూరల్ జిల్లా ప్రజాప్రతినిధులు వరంగల్ రూరల్ జిల్లా ఏర్పాటుకు సూచించిన ఆజాంజాహి మిల్స్ గ్రౌండ్ ప్రతిపాదిత స్థలం నిర్మిస్తే న్యాయపరమైన చిక్కులు తప్పవని ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా 563 నెంబర్ జాతీయ రహదారి సమీపంలోని మామునూరు, తిమ్మాపూర్ ప్రాంతాల్లో నిర్మించాలన్నారు. లేనిపక్షంలో వరంగల్ జిల్లాలాగానే పాత కలెక్టరేట్ నుంచే పాలన కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతీ విద్యార్థి పది మొక్కలను నాటి రక్షించాలి

కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



హరితహారం ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

గీసుగొండ: ప్రతీ విద్యార్థి పది మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. హరితహారంలో భాగంగా మండలంలోని వంచనగిరి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రూ.2.5లక్షలతో పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్‌హీట్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం డీఈవో నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎక్కువ మొక్కలను నాటి వాటికి ప్రత్యేక పేర్లు పెట్టి రక్షించే విద్యార్థులకు జనవరి 26న అవార్డులను ఇవ్వనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. గణిత, సైన్స్ టీచర్‌లు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. డిప్యూటీ సీఎం కూడా కేజీబీవీలు, మోడల్‌స్కూళ్లపై ప్రత్యేక దృష్టిపెట్టి అన్ని వసతులను కల్పిస్తున్నారని వివరించారు. పాఠశాలకు వాటర్‌హీట్ ప్లాంట్‌ను అందించిన రోటరీక్లబ్ చైర్మన్ ప్రొఫెసర్ రామానుజరావును కలెక్టర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీఈవో నారాయణ రెడ్డి, ఆర్డీవో మహేందర్‌జీ, డీఎఫ్‌వో పురుషోత్తం, ఎస్ఎస్ఏ ఈఈ రవిందర్, ఎంపీపీ ముంత కళావతి, ఎంపీటీసీ బొమ్మగాని అంబికశ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇర్షాద్ మరణంపై సీపీకి ఫిర్యాదు



డీసీపీకి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీపీ, ఇర్షాద్ కుటుంబ సభ్యులు

ఖానాపురం: భీమునిపాదం జలపాతం గుట్టపై అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బాలుడు ఇర్షాద్ మరణంపై కుటుంబ సభ్యులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జడ్పీటీసీ ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, సమక్షంలో సీపీ సుధీర్‌బాబుకు, డీసీపి ఇస్మాయిల్‌కు, ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ ఇర్షాద్ తప్పిపోయిన విషయం పోలీస్‌లకు ఫిర్యాదు చేసినా ఖానాపురం పోలీస్‌లు గూడూరు పోలీస్‌లకు సమాచారం ఇవ్వకపోవడంతో మృతదేహం గురించిన సమాచారం ఇవ్వలేక పోయారని అన్నారు. ఇర్షాద్ కేసు విషయంలో ఖానాపురం పోలీస్‌లు వైఫల్యం చెందారని ఆయన అన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేపట్టి హంతకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు శుక్రుమియా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, లాల్‌సాబ్, మహాలక్ష్మీవెంకటనర్సయ్యపాల్గొన్నారు.

క్లర్క్ నియామకంలో అవకతవకలకు పాల్పడుతున్న చైర్మన్

చెన్నారావుపేట: మండలంలోని సూరిపల్లి సొసైటీలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ క్లర్క్ పోస్టు నియామకంలో అవకతవలకు పాల్పడుతున్న సొసైటీ చైర్మన్ మాదాటి శ్రీనువాస్‌పై చర్యలు తీసుకోవాలని సొసైటీ సభ్యుడు, గ్రామ మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ క్లర్క్ పోస్టు కోసం అర్హులైనా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించకుండా సొసైటీలో ఎలాంటి తీర్మానం లేకుండా భర్తీ చేయటం సరికాదన్నారు. సొసైటీలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి అర్హులకు పోస్టును కేటాయించాలని కోరారు.

సినిమాలు

● **నర్సంపేట**

రాంరాజ్: పటేల్ సర్

జయశ్రీ : గౌతమ్‌నందా

అరవింద : దండుపాళ్యం-2

● **పరకాల**

జయ డీలక్స్: ఫిదా

కాకతీయ: గౌతమ్‌నందా

నటరాజ్ : దండుపాళ్యం-2

కొట్టిన కేసులో ఒకరిపై కేసు నమోదు

చెన్నారావుపేట: మండలంలోని ఈర్య తండాలో మహిళను కొట్టిన కేసులో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఎస్సై జగదీష్ తెలిపారు. ఇదే తండాకు చెందిన అజ్మీర మంగమ్మను పొలం దగ్గర నీటి విషయంలో అజ్మీర రవి కొట్టాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రోడ్డు ప్రమాదాల నివారణకు కొత్త చట్టాలు

హైవేలపై మద్యం షాపుల మూత

రూ.360 కోట్లతో 1400 బస్సుల కొనుగోలు

రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

హన్మకొండ అర్బన్: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కొత్త చట్టాలను తీసుకరావడంతోపాటు హైవేలపై ఉన్న వైన్‌షాపులను మూసివేస్తామని రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని ములుగురోడ్ సమీపంలో గల ఆర్టీసీ జోనల్ శిక్షణ కేంద్రంలో మంగళవారం హరితహారంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం కోటికి పైగా వాహనాలు సంచరిస్తున్నాయని, వివిధ ప్రమాదాల మూలంగా నెలకు 7 వేల మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు, సురక్షితమైన ప్రయాణానికి ప్రభుత్వం త్వరలో రవాణ శాఖలో కొత్త చట్టాలను తీసుకురాబోతుందన్నారు.



ఆర్టీసీ జోనల్ శిక్షణ కేంద్రంలో మొక్కలు నాటుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ప్రధానంగా హైవేలపై ఉన్న మద్యం దుకాణాలను మూసివేయడంతో పాటు యాక్సిడెంట్ స్పాట్‌లను గుర్తించామన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగానే ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనదారులు కూడా విధిగా హెల్మెట్ పెట్టుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తుందన్నారు.

కొత్తగా 230 బస్సులు...

సిరిసిల్ల జిల్లాలో రూ.18 కోట్లతో డ్రైవర్‌ల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతీ జిల్లాలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో డ్రైవర్‌ల శిక్షణ కేంద్రాన్ని నిర్మిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 96 డిపోల్లో బస్ స్టేషన్‌ల అభివృద్ధి కోసం ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ అభివృద్ధి నిధులు కేటాయించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఏర్పాటైన జిల్లాల కోసం 230 కొత్త బస్సులను కొనుగోలు చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రూ.360 కోట్లతో 1400 బస్సులను కొనుగోళ్ల చేశామన్నారు.

రోజుకు 90 లక్షల మందికి సేవలు.

రాష్ట్రవ్యాప్తంగా 1200 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదన్నారు. కేవలం రోడ్లు సరిగా లేకపోవడం మూలంగానే ఈ గ్రామాలకు బస్సుల సౌకర్యం లేదని, వీటి మరమ్మతుల కోసం ప్రభుత్వం రవాణ శాఖకు రూ. 1000 కోట్లు కేటాయించదన్నారు. ఆర్టీసీ 21 జిల్లాల్లో నష్టాలతో నడుస్తున్నప్పటికీ నిత్యం ఆర్టీసీ నిత్యం రోజుకు 90 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేస్తుందని, ఇందులో వరంగల్‌లో 10లక్షల మంది ప్రయాణికులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అమ్రపాలి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, ఆర్టీసీ ఈడీ సత్యనారాయణ, ఆర్‌ఎం సూర్యకిరణ్, కార్పొరేటర్ వీర భిక్షపతి, డీవీఎం రాములు, డిపో మేనేజర్లు భూపతిరెడ్డి, భానుకిరణ్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నర్సంపేటలో...

నర్సంపేట : నర్సంపేట డిపోలో భద్రతావనం కార్యక్రమంలో భాగంగా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మంగళవారం మొక్కలు నాటారు. అనంతరం రాజధాని బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 96 డిపోల నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. రూ.60కోట్లతో రాష్ట్రంలోని ప్రతీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సివిల్ సప్లయీ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరిక మేరకు నర్సంపేట డిపో 10పల్లె వెలుగు బస్సులను కేటాయిస్తామని మంత్రి హామీనిచ్చారు. వరంగల్ రీజన్ పరిధిలోని 33 మంది డ్రైవర్లను ఘనంగా సన్మానించారు. కాగా, నర్సంపేట ఆర్టీసీ డిపో ఆవరణలో భద్రత వనం కార్యక్రమంలో భాగంగా పెద్ది, రీజనల్ మేనేజర్ సూర్యకిరణ్ నర్సంపేట డిపో మేనేజర్ విజయరావు, కార్మికులతో కలిసి మంత్రి మొక్కలు నాటారు.

జనగామలో..

జనగామ, ఆంధ్రజ్యోతి: జనగామ జిల్లాలో మంగళవారం మంత్రి మహేందర్‌రెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పెంబర్తిలో రవాణ శాఖ యూనిట్ నూతన కార్యాలయ నిర్మాణం జరిగే ప్రదేశంలో శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు పెంబర్తి వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సుల హాల్టింగ్‌కు మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే యా దగిరిరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ సంస్థ ద్వారా 1400 బస్సులు కొనుగోలు చేశా మని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు 120 కొత్త బస్సులు కేటాయించమన్నారు. కలెక్టర్ శ్రీదేవసేన, మునిసిపల్ చైర్‌పర్సన్ జి.ప్రేమలతారెడ్డి పాల్గొన్నారు.

అన్ని జిల్లా కేంద్రాల్లో పెనాల్టీ పాయింట్ల విధానం

రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

మట్టెవాడ (వరంగల్): రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో వాహనాలకు పెనాల్టీ పాయింట్లు అమలు చేస్తామని రోడ్డు, రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్‌లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో మంత్రి మహేందర్‌రెడ్డి హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ వాహనాలకు పెనాల్టీ పాయింట్ల విధానం మంగళవారం నుంచి హైదరాబాద్‌లో అమలులోకి వచ్చిందని, దీనిని రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కూడా అమలులోకి తెస్తామని చెప్పారు.

ఈ కొత్త విధానం వల్ల రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనదారుడికి ముందు జరిమాన ఆ తర్వాత పాయింట్లను బట్టి చర్యలు ఉంటాయని చెప్పారు. వాహనదారుల్లో రహదారి భద్రత, క్రమశిక్షణ అలవరచడానికి ఈ పెనాల్టీ విధానం దోహదపడుతుందన్నారు. ఈ విధానం అమలుకు పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా సమన్వయంతో పని చేస్తాయన్నారు. రోడ్డు ఉన్న ప్రతీ గ్రామానికి బస్సులు నడుపనున్నట్టు చెప్పారు. రవాణశాఖలోని సిబ్బంది కొరతను సీఎం దృష్టికి తీసుకువచ్చి త్వరలో ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు.

ఆకు పచ్చని తెలంగాణ కోసమే హరితహారం కార్యక్రమంలో భాగంగా రవాణాశాఖ కార్యాలయాలు, బస్ డిపోలలోని ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నట్లు మంత్రి మహేందర్‌రెడ్డి చెప్పారు. వరంగల్ రవాణశాఖ కార్యాలయంలో వాహనదారులకు ఉచితంగా పండ్ల మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.



జిల్లా రవాణ శాఖ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి

ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే అరూరి రమేష్, డీటీసీ శివలింగయ్య, ఆర్డీవో వెంకారెడ్డి, ఖిలావరంగల్ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్టీఏ మెంబర్ రాజు, రవాణ శాఖ అధికారులు రమేష్ రాథోడ్, కంచి వేణు, రవీందర్, వెంకటరమణ, అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు, కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టుకు పుట్టిన రోజు వేడుక

చెట్టుకు పుట్టినరోజు పండుగచేసి పర్యావరణ పరిరక్షణలో తన బాధ్యతను చాటుకున్నాడు ములుగుకు చెందిన చుంచు రమేష్. స్థానిక తహసీల్దార్ కార్యాల య రోడ్డులోని ఆర్‌ఆర్ ఫొటోస్టూడియో, బట్టల దుకా ణం నడుపుతున్న రమేష్ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఏడాది క్రితం తన షాపు ఎదుట మొక్కను నాటాడు. ప్రతీరోజు నీళ్లుపోస్తూ మొక్కను సంరక్షించాడు. ఈక్రమంలో ఏడాది తరువాత అది పెరిగి పెద్దదైంది. మంగళవారానికి సరిగ్గా మొక్కనాటి ఏడాది కావడంతో మిత్రులను ఆహ్వానించిన రమేష్ వారి సమక్షంలో చెట్టుకు మొదటి పుట్టినరోజు వేడుకలు జరిపారు. కేక్‌కూడా కట్‌చేయడంతో అందరూ చెట్టుకు శుభాకాంక్షలు చెప్పడంతోపాటు రమేష్ ఆలోచనను అభినందించారు.

-ములుగు



వివాహిత మృతదేహంతో రాస్తారోకో

పిల్లలకు న్యాయం చేయాలని బంధువుల డిమాండ్

ములుగు(జయశంకర్ జిల్లా) : భర్తచేతిలో బలైన బొంత సుమలత(26) మృతదేహంతో మంగళవారం ములుగులో జాతీయ రహదారిపై బంధువులు, మహిళా సంఘాల ప్రతినిధులు రాస్తారోకో చేశారు. ఎంజీఎంలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని ములుగుకు తీసుకురాగా న్యాయం కోరుతూ మొదట సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎస్సై వెంకటేష్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు వినలేదు. ఓ దశలో తీవ్ర ఆగ్రహానికి గురైన సుమలత బంధువులు పోలీసుల అదుపులో ఉన్న భర్త యాదయ్యను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. భార్యను హత్యచేయడంతో ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారని, వారి సంరక్షణను యాదయ్య చూస్తాడనే నమ్మకంలేదని పేర్కొన్నారు. అతడికి సంబంధించిన యావదాస్తిని పిల్లల పేరున రాసివ్వాలంటూ డిమాండ్ చేశారు. అక్కడినుంచి జాతీయ రహదారి వద్దకు వచ్చిన వారు మృతదేహంతో రాస్తారోకో చేశారు. దీంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. డీఎస్పీ దక్షిణామూర్తి రాస్తారోకో ప్రాంతానికి వచ్చి సుమలత బంధువులతో మాట్లాడారు. పిల్లలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.



ములుగులో మృతదేహంతో రాస్తారోకో చేస్తున్న బంధువులు

స్కూల్ బ్యాగులో రక్తపింజర

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : కేసముద్రం మండలం కోమటిపల్లి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న అజ్మీరా అఖిల స్కూల్ బ్యాగులో రక్తపింజర ప్రత్యక్షమైంది. ఆ గ్రామ శివారు చంద్రుతండాకు చెందిన అఖిల ఇంటి వద్ద నుంచి బ్యాగుతో సహా ఆటోలో స్కూల్‌కు వచ్చింది. ప్రార్థన అనంతరం మొదటి పీరియడ్‌లో వాటర్ బాటిల్ కోసమని బ్యాగును తెరిచింది. బ్యాగులో పాము ఉండడాన్ని గమనించిన విద్యార్థిని భయంతో ఏడ్చుకుంటూ ఉపాధ్యాయుడికి తెలిపింది. వెంటనే ఇరుగుపొరుగు వచ్చి బ్యాగులోంచి పామును వెలికి తీసి చంపేశారు. సదరు పామును గమనించగా విషపూరితమైన రక్తపింజరగా గుర్తించారు. పాము విద్యార్థిని ఇంటివద్దనే బ్యాగులో చేరిందని తెలుస్తోంది. ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థి ప్రాణాలకు అపాయం జరిగేదని వాపోయారు.



విద్యార్థిని బ్యాగులోంచి వెలికి తీసిన రక్తపింజర

సెప్టెంబర్ 10న కేయూ దూరవిద్య డిగ్రీ ప్రవేశ అర్హత పరీక్ష

కాళోజీ జంక్షన్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని దూరవిద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీ కోర్సులకు ప్రవేశ అర్హత పరీక్షను సెప్టెంబర్ 10న నిర్వహించనున్నట్లు కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్ దినేష్‌కుమార్ తెలిపారు. ఏ విద్యార్హత లేకున్నా 2017- 6- 30 నాటికి 18 ఏళ్ళు నిండి ఉండాలన్నారు. దూరవిద్యలో డిగ్రీ చేయాలనుకునే ఆసక్తిగల వారు దరఖాస్తులను దూరవిద్య కేంద్రంలో, వివిధ జిల్లాల్లోని అధ్యయన కేంద్రాల్లో పొందాలన్నారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 1 వరకు అఖరు తేదీ అని పేర్కొన్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



బహిరంగ సభకు హాజరయిన ఆటో డ్రైవర్లు, ఇన్‌సెట్లో మంత్రి మహేందర్‌రెడ్డి

రవాణ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ■ నగరంలో హోరెత్తిన ఆటో డ్రైవర్ల బహిరంగ సభ

వరంగల్ అర్బన్ స్పోర్ట్స్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆటో కార్మికుల పాత్ర మరువలేనిదని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రవాణ శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఆటో కార్మికుల సంక్షేమం కోసం రూ.52 కోట్ల ఆటో పన్ను రద్దు చేశారని గుర్తు చేస్తూ.. ఇళ్లు లేని ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్ రూంలు అందిస్తామన్నారు. ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా హన్మకొండలోని ఏనుగుల గడ్డ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన ఆటో డ్రైవర్ల బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బస్టాండ్లు, డిపోల సమీపంలో ఆటో స్టాండుల ఏర్పాటునకు కృషి చేస్తామని, ఆర్టీఏ, ఆర్టీసీ అధికారుల వేధింపులు ఆటోవాలాలకు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆటో కార్మికులు గౌరవప్రదంగా జీవనం కొనసాగిస్తూ వారి పిల్లలను డాక్టర్లుగా, ఐఏఎస్‌లుగా తీర్చి దిద్దడం అభినందనీయమన్నారు.

వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలకు భిన్నంగా ఆటో కార్మికులు తమవంతు పాత్ర పోషించారన్నారు. ఆటో కార్మికుల కోసం తనవంతు సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకూ ఆటో కార్మికుల వెంట ఉంటానని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. ఆటో కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళతానని చెప్పారు. ఇన్సూరెన్స్ కంపెనీలతో మంత్రులు మాట్లాడి ఆటో డ్రైవర్లకు ఆటోలపైన ఇన్సూరెన్స్‌ను తగ్గించేలా చర్యల తీసుకోవాలని కోరారు. ఆటో కార్మికులపై ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల వేధింపులు మితిమీరుతున్నాయని త్వరలోనే వాటి భరతం పడతామని హెచ్చరించారు. ఆటో కార్మికులకు ఆసరాగా ఉండేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందించాలని సీఎంని కోరతామని తెలిపారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ ఆటో కార్మికుల బాధలు పోవాలంటే ప్రత్యేక కార్పొరేషన్ అవసరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆటో కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆటో కార్మికులపై వడ్డీ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయన్నారు. ఆటో కార్మికులకు బ్యాంకుల ద్వారా ఆటోలు ఇప్పించేలా ప్రయత్నం చేస్తామన్నారు.

సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (టాడు) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుడిమళ్ల రవికుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమానికి రూ.1000 కోట్లతో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో రిక్షాలకు ఇన్సూరెన్స్‌పై 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది ఆటోలపైనే జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రైవేటు ఫైనాన్స్‌ల దోపిడీని అరికట్టాలని, ఆటోలు సీజ్ చేయకుండా చూడాలని, ఆటోలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలకు గురన ఆటో కార్మికుల వైద్యం కోసం విరాళాలు సేకరించి రూ.43వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 11 అంశాలతో కూడిన డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ సందర్భంగా ఇటీవల సివిల్స్ ర్యాంక్ సాధించిన హసన్‌పర్తికి చెందిన ఆటో డ్రైవర్ చెన్నూరి రమణయ్య కుమారుడు రూపేష్‌ను మంత్రి మహేందర్ రెడ్డి సన్మానించారు. అదే విధంగా పెద్దమ్మగడ్డకు చెందిన ఆటో డ్రైవర్ సారంగపాణి కుమార్తె నవ్యను సన్మానించారు. 14 మంది ఉత్తమ ఆటో డ్రైవర్లకు వెయ్యి రూపాయల చొప్పున నగదు పారితోషకంతో పాటు జ్ఞాపికలు అందించి సన్మానించారు. వరంగల్ జిల్లాలో ఏకైక ఆటో డ్రైవర్ లక్ష్మిని కూడా మంత్రి సన్మానించారు.

కార్యక్రమంలో ఇంకా 'కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి, గొర్రెల పెంపకం దారుల సహకార సంస్థ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంస్థ చైర్మన్ చాడ వాసుదేవారెడ్డి, కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, జ్యోతి పరమేష్, టాడు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్, అర్బన్ జిల్లా ప్రధాన అధ్యక్షుడు మంద శ్రీధర్‌రెడ్డి, రూరల్ జిల్లా కార్యదర్శి గౌనిరాజు, రమేష్, చీకటికుమార్, ఈసంపల్లి సంజీవ, మడికొండ బాబు, కుమార్, రాజు, మంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





ఉత్తమ ఆటోడ్రైవర్లకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం, సివిల్స్ సాధించిన రూపేష్‌ను అభినందిస్తున్న మంత్రి

కోర్టు కేసుతో సంబంధం లేదు

ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ నేత ఇనుగాల శ్రీధర్




మాట్లాడుతున్న ఇనుగాల శ్రీధర్

రెవెన్యూ కాలనీ(హన్మకొండ): విలీనమైన ఉద్యోగుల కోర్టు కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీకి, ఐఎన్‌టీయూసీకి ఎటువంటి సంబంధం లేదని ఆ కేసు ఎవరు వేశారో తమకు తెలియదని 327 యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ అన్నారు. హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ గెస్ట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ కావాలనే కొందరు తమ యూనియన్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విలీనం కోసం 327 ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించామని గుర్తు చేశారు. అలాంటి యూనియన్‌పై కావాలనే కొందరు పనిగట్టుకొని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఒక చానల్లో కోర్టు వేసింది కాంగ్రెస్ పార్టీ అని తప్పుడు ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు వచ్చి మద్దతు తెలిపాయన్నారు. అలాంటి సంఘాలపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలన్నారు. కార్మికులను విచ్ఛిన్నం చేయాలనే కుట్రతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని కార్మిక సంఘాలు పనిగట్టుకొని ఆరోపణలు చేస్తున్నాయని అలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు.

ఐఎన్‌టీయూసీ అనుబంధ 327 యూనియన్ కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కులను సాధించిందని గుర్తు చేశారు. జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో కార్మిక హక్కులను సాధించామన్నారు. విలీనమైన ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యలపై 327 యూనియన్ కృషి చేస్తోందని శ్రీధర్ తెలిపారు.

రీజనల్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా దొంతు రమేష్



వరంగల్ అర్బన్ అగ్రికల్చర్: రీజనల్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా దొంతు రమేష్ నియామకమయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వ సమాచార ప్రసార శాఖ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పీకే ఝా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ జర్నలిస్టు అయిన దొంతు రమేష్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు సుపరిచితుడే. జర్నలిస్టు కోటాలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ ప్రాంతీయ సెన్సార్ బోర్డు అడ్వయిజరీ మెం బర్‌గా నియామకమయ్యారు. ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 24 ఏళ్లుగా జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన టీవీ 9 ఛానల్‌కు సీనియర్ ప్రిన్సిపల్ కరస్పాండెంట్‌గా వరంగల్ కేంద్రంగా పని చేస్తున్నారు. సెన్సార్ బోర్డు మెంబర్‌గా నియామకమైన ఆయన హైదరాబాద్ కేంద్రంగా తెలుగు సినిమాల సెన్సార్ విధానంలో పాల్గొంటారు.

విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విలీనంపై హైకోర్టులో కేసు వేయడంపై నిరసన

ప్రధాన రహదారిపై రాస్తారోకో.. ర్యాలీ



విద్యుత్ భవన్ ఎదుట మహాధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

రెవెన్యూ కాలనీ(హన్మకొండ): విద్యుత్ సంస్థల్లో విలీనమైన ఉద్యోగుల అంశంపై హైకోర్టులో కొందరు రిట్ పిటిషన్ వేశారని ఆరోపిస్తూ మంగళవారం హన్మకొండ విద్యుత్ భవన్ ఎదుట విలీనమైన విద్యుత్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. గంటపాటు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి అర్బన్ కలెక్టర్ అమ్రపాలి కాటాకు వినతిపత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా టీఆర్‌వీకేఎస్ ఎన్పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శు లు ఉదయభాస్కర్, బండారి ప్రభాకర్, ప్రాం తీయ అధ్యక్షుడు గులామ్ రబ్బానీ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను సుమారు 21 వేల మందిని విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంద న్నారు. కొంత మంది బయటి వ్యక్తులు కొన్ని కార్మిక సంఘాల ముసుగులో హై కోర్టులో కేసు వేశారని ఆరోపించారు.

గత 25 సంవత్సరాలుగా సంస్థను నమ్ముకొని చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న ఉద్యోగులు రెగ్యులర్ అయిన సంతోషం కూడా లేకుండా చేశారని, నోటికి వచ్చిన ముద్దను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికుల పొట్టను కోర్టుల్లో కేసు వేసి అడ్డుకోవద్దన్నారు. 1104 యూనియన్ కంపెనీ సెక్రెటరీ ఎ.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కొంత మంది విలీనమైన ఉద్యోగుల నోటి కాడి ముద్దను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలను పాల్పడవద్దన్నారు.

కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు తిరుపతిరెడ్డి, సామ్యానాయక్, విజేందర్ రెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వర్‌రావు, విలీనమైన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, విద్యుత్ భవన్ ఎదుట మహాధర్నా సందర్భంగా రెండు కార్మికుల సంఘాల నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణ సందర్భంగా ఒకరికొకరు నెట్టుకుంటుపోయారు. సుబేదారి పోలీసులు వచ్చి ఘర్షణ పడుతున్న కార్మిక సంఘాల నాయకుల ఘర్షణను సద్దుమనిగించారు.

నోటికాడ ముద్దను లాక్కొనే ప్రయత్నం

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేశారని కొందరు కావాలని కోర్టుల్లో కేసు వేసి నోటి కాడి ముద్దను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. అమరవీరుల స్థూపం వద్ద విద్యుత్ ఉద్యోగుల ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా సుమారు 21 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేశారన్నారు. విద్యుత్ ఉద్యోగుల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపితే ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకులు కేసులు వేసి వారి జీవితాల్లో చీకటి నింపేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

అక్కంపేటలో ఇంటింటా సర్వే

ఆత్మకూరు : అక్కంపేటలో రెవెన్యూ రికార్డుల సవరణలో భాగంగా ఇంటింటికి రెవెన్యూ అధికారులు తిరుగుతూ సమగ్ర సర్వేను నిర్వహించారు. మంగళవారం తహసీల్దార్ వెంకన్న ఆదేశాలనుసారం వీఆర్‌వో మల్లేషం, వీఆర్‌ఏలతో కలిసి సర్వేను నిర్వహించి రైతుల వద్ద ఉన్న పట్టా పాస్‌బుక్‌లు, పహణీ, 1బీ, సేత్వార్ చూసి కుటుంబ వివరాల సేకరణ ప్రొఫార్మాలో తీసుకొని రైతుల చేత సంతకాలు తీసుకుంటున్నారు. ఈ సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయడంతో పాటు నిజమైన లబ్ధిదారులతో సాదా బైనామాల కిందపాస్ పుస్తకాలను అంజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, సమాచారాన్ని సిబ్బందికి అందించాలని తహసీల్దార్ కోరారు.

భూ సర్వేను వినియోగించుకోవాలి

● జాయింట్ కలెక్టర్ హరిత



సర్వాపూర్‌లో భూ సర్వేలో వివరాలను సేకరిస్తున్న హరిత

దామెర : గ్రామీణ ప్రాంతాల్లో ప్యూరిఫికేషన్ పేరుతో నిర్వహిస్తున్న భూ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జేసీ హరిత సూచించారు. సర్వాపూర్‌లో ప్రయోగాత్మకంగా మంగళవారం చేపట్టిన ప్యూరిఫికేషన్ కార్యక్రమంలో జేసీ పాల్గొని, లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో రెండు విభాగాలుగా బృందాలు ఏర్పడి, సర్వే నిర్వహించారు. ప్రతీ ఇంటింటికీ తిరిగి, రైతులు, గ్రామంలోని ప్రజలకు చెందిన భూ సంబంధిత వివరాలను సేకరించారు. రైతుల వద్ద ఉన్న పట్టాపాస్‌బుక్‌లు, పహాణీ, 1బీ, సేత్వార్ వంటి వాటిని పరిశీలించారు. కుటుంబ వివరాల సేకరణ ప్రొఫార్మాలో పొందుపరుస్తూ, వారి సంతకాలను సైతం సేకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో భాగంగా చేపట్టిన భూ సర్వే ద్వారా ఎవరెవరికి... ఎంతెంత... భూమి ఉందనేది ఖచ్చితమైన వివరాలు సేకరించవచ్చని తెలిపారు. ఇక ముందు భవిష్యత్‌లో భూ సంబంధిత తగాదాలు తలెత్తవని, రెవెన్యూ పరమైన సమస్యలు సమసిపోతాయని అన్నారు. ప్రభుత్వం అందించే ఎలాంటి సాయమైనా లబ్ధిదారుడికి నేరుగా చేరుతుందని స్పష్టం చేశారు.

సర్వేకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని జేసీ సూచించారు. రైతులకు కూడా భవిష్యత్‌లో ఉపయోగపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ బి.సరిత, గిర్దావర్ షఫీ అహ్మద్, వీఆర్‌వోలు రాజు, సతీష్, శైలజ, సుజాత, ఆనందర్‌కుమార్, సంపత్, శ్రీనివాస్, బాబు, వీఆర్‌ఏలు రాజు, రమానుజం, నాగేశ్వర్‌రావు, తిరుపతి పాల్గొన్నారు.

కలెక్టరేట్ కోసం కొవ్వొత్తులతో ర్యాలీ

పరకాల : కలెక్టరేట్‌ను పరకాలలో ఏర్పాటు చేయాలని లేదా రెవెన్యూ డివిజన్ చేస్తూ జయశంకర్ జిల్లాలో పరకాలను విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సానిక అంబేద్కర్ సెంటర్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీ ప్రారంభించి.. అమరధామం వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడి ప్రాణాలను పోగొట్టుకున్న పరకాల అమరవీరుల జ్ఞాపకార్థంగా అమరధామం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొలుగూరి రాజేశ్వర్‌రావు, పిట్ట వీరస్వామి, ఏకు సారయ్య, బొచ్చు కృష్ణారావు, బొచ్చు భాస్కర్, రాంమూర్తి, యాట నరేష్, నక్క చిరంజీవి, దుప్పటి సాంబయ్య, ఇనుగాల రమేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ నిలిపివేయాలి

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి

వరంగల్ రూరల్ కల్చరల్ : ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించే నేపంతో పాఠశాలల మూసి వేత ప్రక్రియను నిలిపివేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలోని సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించడంగానీ పాఠశాలలను మూసివేయడంగానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని, ఇదే విషయం ముఖ్యమంత్రి సైతం ధ్రువపరిచారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఒక్క పాఠశాలను కూడా మూసి వేయవద్దని ఆదేశాలిచ్చారని.. అయినప్పటికీ కొన్ని మండలాల్లో 10నుంచి 20మంది విద్యార్థులున్న పాఠశాలలను మూసివేసే విధంగా ఎంఈవోలు ఉత్తర్వులు ఇచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బండారి మధు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంగా ప్రకటించాలి : అఖిలపక్షం నాయకులు

పరకాల రూరల్ : జిల్లా కేంద్రంగా పరకాలను ప్రకటించాలని చర్లపల్లికి చెందిన టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు గ్రామానికి చెందిన 100మందితో తీర్మాణం చేశారు. పరకాల అఖిల పక్షం నాయకులు కొలుగూరి రాజేశ్వర్‌రావు, పిట్ట వీరస్వామి, టీడీపీ మండల అధ్యక్షులు చాడ రవీందర్‌రెడ్డి, ఆధ్వర్యంలో మంగళవారం చర్లపల్లిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి పరకాలను జిల్లా కేంద్రంగా పోరాటం చేయడానికి కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు నందికొండ రాజిరెడ్డి, బీజేపీ గ్రామకమిటీ అధ్యక్షుడు అమ్మ అయిలయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్, రాజిరెడ్డి, ఆగయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్‌గౌడ్

ఆత్మకూరు : ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుచేస్తూ హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆత్మకూరులో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం పబ్లిసిటీకి పరిమితమైందే తప్ప.. అభివృద్ధి చేయడంలో విఫలమైందని విమర్శించారు. అందుకు నిదర్శనమే పెరుగుతున్న వృక్షాలను అడ్డగోలుగా, అక్రమంగా నరుకుతూ సొమ్ము చేసుకుంటున్న స్మగ్లర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని, దాని వెనుకున్న ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. హరితహారం పథకం కింద మొక్కలు నాటడం కంటే పెరుగుతున్న వృక్షాలను ఎవరు నరుకకుండా రక్షించుకుంటే సరిపోతుందని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగానే ఇళ్ల ఆవరణలో, పరిసరాల్లో పండ్లు, పూల మొక్కలను పెంచుకుంటున్నారని అన్నారు.

'లబ్ధిదారులకు గొర్రెలను అందించాలి'

వరంగల్ రూరల్ : జిల్లాలో గొల్ల, కురుమలకు ప్రభుత్వం రుణాల యూనిట్లను మంజూరు చేసి.. వారికిఇచ్చే గొర్రె, మేకలను పంపిణీ మరిచిందని.. వెంటనే లబ్ధిదారులందరికీ ప్రభుత్వం జాప్యం చేయకుండా గొర్రె, మేకలను అందించాలని గొర్రె, మేక పిల్లల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర నాయకుడు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం డీఆర్‌వో హరిసింగ్‌కు ఆ సంఘం సభ్యులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 12,818 గొల్ల, కురుమల సభ్యులకు రుణాలు మంజూరు చేయగా.. వారందరు ఒక్కొక్క యూనిట్ కోసం రూ.31,500చొప్పున డీడీలు తీసి వేచిచూస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1500మందికే యూనిట్లను పంపిణీ చేయడం చేశారన్నారు. మిగతావారందరికీ గొర్రె, మేక పిల్లల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల, కురుమల సంఘం జిల్లా కన్వీనర్ పలికి మధుకర్, చల్ల మల్లయ్య, కొమురయ్య, రవికుమార్, భిక్షపతి, మల్లేశం, తదితరులు ఉన్నారు.

తెలంగాణ రత్న అవార్డుకు సుమన్ ఎంపిక

శాయంపేట : అర్పిత సాంస్కృతిక సేవా సంస్థ విశాఖపట్నం వారు అందజేస్తున్న తెలంగాణ రత్న అవార్డుకు పత్తిపాక గ్రామానికి చెందిన మొగ్గం సుమన్ ఎంపిక కావడం జరిగింది. సామాజిక స్ఫూర్తి గీతాలను రచించడంతో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్న క్రమంలో గుర్తించి అవార్డును అందజేస్తున్నట్లు సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ నెలలోనే ఈ అవార్డును అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కాగా, సుమన్ గతంలో అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. తనను అవార్డుకు ఎంపిక చేసిన సేవా సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్ ఏర్పాటులో జాప్యం

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి

సంగెం : కొత్త జిల్లాల ఏర్పాటులో చూపిన ఉత్సాహం కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. హన్మకొండలోని టీడీపీ రూరల్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పది జిల్లాలను 31జిల్లాలుగా మార్చిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం.. అన్ని జిల్లాల్లో మౌళిక సదుపాయాలను కలిపించడంలో విఫలమైందని పేర్కొన్నారు. కొత్త జిల్లాగా వరంగల్ రూరల్‌ను ఏర్పాటు చేసినా.. ఇప్పటి వరకు ఎలాంటి పరిపాలన పరంగా పూర్తి స్థాయిలో పాలన సాగించలేకపోతున్నదని అన్నారు. రాజకీయ లబ్ధికోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాల పక్రియతో ప్రజలకు ఒరిగింది ఏమిలేదని అన్నారు. ప్రశాంతంగా ఉన్న ఉమ్మడి జిల్లాల ప్రజలను నూతన జిల్లాలతో ప్రజలకు మనశాంతి లేకుండాచేశారని అన్నారు. నూతన జిల్లా కేంద్రంగా అన్ని వనరులున్న నర్సంపేటను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. నర్సంపేట ఉమ్మడి జిల్లాలో ఉన్న పట్టణాల్లో రెండోపెద్ద పట్టణంగా గుర్తింపు పొందిందన్నారు. నర్సంపేటలో జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల నియోజవర్గ ప్రజలు అందోళనలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని రేవూరి అన్నారు. నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు ఆందోళనలు చేస్తామన్నారు.

నేడు నర్సంపేటలో దీక్షా..

నర్సంపేటలో జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే దీక్షకు ప్రజలు సహకారం అందించాలని ప్రకాశ్‌రెడ్డి కోరారు. పట్టణ ప్రజల ఆకాంక్ష కనుగుణంగా నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం నర్సంపేటలోని గెస్ట్‌హౌస్ వద్ద నిర్వహించే దీక్షను విజయవంతం చేసి, ప్రభుత్వానికి కనువిప్పు కలుగించే విధంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.



సదస్సులో మాట్లాడుతున్న కస్టమ్స్ ఆఫీసర్ శివకృష్ణ

'వస్తుసేవల పన్నులతోనే ప్రగతి'

పరకాల : వస్తుసేవల పన్నులతో దేశం ప్రగతి పథంలో ఉంటుందని అసిస్టెంట్ కమిషనర్ సెంట్రల్ ఎక్సైజ్ (కస్టమ్స్) కె.శివకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్వర్ణా గార్డెన్‌లో వస్తు సేవల పన్నుపై అవగాహన సదస్సును కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ వారిచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వస్తు సేవల పన్నులవల్ల వర్తకులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, వేధింపులకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా టాక్స్‌బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ రవికుమార్, కిరాణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచర్ల అశోక్, స్థానిక టాక్స్ కన్సల్టెంట్ నిప్పాని సత్యనారాయణ, సురేష్, ఎస్సై సౌరభాన్ పాల్గొన్నారు.

మొక్కలను బాధ్యతతో సంరక్షించుకోవాలి : డీసీపీ

శాయంపేట : మొక్కలను నాటడంతోపాటు బాధ్యతతో సంరక్షించుకోవాలని డీసీపీ ఇస్మాయిల్ అన్నారు. పత్తిపాక గ్రామ శివారులోమంగళవారం ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హరితహారంను ఎంతో బాధ్యతతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పరకాల ఏసీపీ సుధీంద్ర,ఎస్సైలు నరేష్‌కుమార్, రాజబాబు, స్టోన్ క్రషర్ నిర్వహకులు దేవేందర్‌రెడ్డి, గ్రామస్థులు గంటా శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎమ్డీ హైదర్ తదితరులు పాల్గొన్నారు.



పత్తిపాకలో మొక్కనునాటి నీరు పోస్తున్న డీసీపీ ఇస్మాయిల్

'మొక్కలే మానవాళికి జీవనాధారం'

దామెర : మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారమని, ప్రతీ ఒక్కరు నాటిన మొక్కలను ఎంపీడీవో నర్మద అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఒగ్లాపూర్‌లో ఇంటింటికీ తిరిగి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరయ్యారు. ఇందులో వివిధ రకాలైన పండ్లనిచ్చే మొక్కలు, అలంకరణ మొక్కలు పంపిణీ చేశారు. సర్పంచ్ కనుకుంట్ల శారద, గ్రామాభివృద్ధి చైర్మన్ జీవన్‌రావు, సాక్షర భారత్ విలేజ్ కోఆర్డినేటర్ మన్నెం వసుమతి, మాజీ సర్పంచ్ మేడిపెల్లి యాదగిరి, మేడిపెల్లి శ్రీలత, కనుకుంట్ల భిక్షపతి, ఆకుల కోటేశ్వర్, కొమురయ్య, కనుకుంట్ల రాజు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ లక్ష్యం కనుమరుగు

నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం





గడువు ముంచుకొస్తున్నా అధికారులను వదలని మొద్దునిద్ర • ఆగస్టు 10లోగా పనులు పూర్తవడం కష్టమే..

బిల్లుల మంజూరులో జాప్యంతో పలుచోట్ల అర్ధాంతరంగా నిలిచిన నిర్మాణాలు

ఒకటికి, రెండుకు ఆరుబయటికి వెళ్లే పరిస్థితులు ఎక్కడో కుగ్రామాల్లో కాదు.. నగరాలు, పట్టణాల్లోనూ నేటికీ కనిపిస్తున్నాయి.. వాస్తవానికి ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పు వస్తేనే ఎక్కడపడితే అక్కడ మల,మూత్ర విసర్జన జరగదు. అంతే కాదు నగరాల్లోని ప్రధాన కూడళ్లలో మరిన్ని సులభ్ కాంప్లెక్సుల నిర్మాణం జరగాలి. ప్రధానంగా ప్రతీ ఇంట్లో ఒక మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలి.. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన విధంగా 2018 అక్టోబర్ 2 నాటికి స్వచ్ఛ తెలంగాణ సాధించుకోగలం. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ పథకాల్లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీల్లో బహిరంగ మలమూత్ర విసర్జన రహిత(ఓడీఎఫ్) స్కీంను అమలుచేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పథకంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ పరిస్థితిపై పరిశీలనాత్మక కథనం.

MAHABUBABAD

నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణ పనులు



మహబూబాబాద్‌లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, జేసీ, ఆర్డీవో(ఫైల్)

ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్

మానుకోట జిల్లాలోని ఏకైక మున్సిపాల్టీతో పాటు 231 గ్రామపంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. ఓడీఎఫ్ పథకంలో భాగంగా జిల్లాలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నపట్టికి వేగవంతంగా కొనసాగక బిల్లుల చెల్లింపుల జాప్యమో లేకా అధికారుల నిర్లక్షమో.... ఇతరత్రా కారణలతో నత్తనడకన పనులు సాగుతున్నాయి. దీంతో మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడిందని చెప్పవచ్చు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. ఇటీవల సమీక్షలో కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో 57,795 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరీ కాగా అందులో కేవలం 19,811 మాత్రమే నిర్మాణాలు పూర్తికాగా, 14796 మరుగుదొడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఇంకా 23,658 మరుగుదొడ్లను ప్రారంభించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. మానుకోట పట్టణంలో 2905 గృహాలకు మరుగుదొడ్లు లేవని అధికారులు గుర్తించారు. వారందరు నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నారు. అందులో ఇప్పటికే 1249 పూర్తి అయ్యాయి. 983 బెసిమెంట్, ఓడల స్టేజీ వరకు నిర్మాణాలు జరిగి, మొదటి దఫా బిల్లులు అందాయి. ఇక మిగిలిన 711 మరుగుదొడ్ల నిర్మాణాలు కూడా మొదలు పెట్టారు.

ఓడీఎఫ్ అంటే..



వరంగల్ సిటీ : ఓడీఎఫ్ అంటే ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ(బహిరంగ మల, మూత్ర విసర్జనరహితం) అని అర్థం. 'స్వచ్ఛభారత్' సాకారానికి కృషిచేసేందుకు 2015లో కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్ పథకాన్ని ప్రారంభించింది. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 'స్వచ్ఛభారత్' కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలనేది ఈ పథకం ముఖ్య ఉద్దేశం. బహిరంగ మల, మూత్ర విసర్జన ద్వారా ప్రజారోగ్యానికి హాని కలుగుతుంది. ఈ కారణంతో ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులు వివిధ వ్యాధుల బారినపడి మృతి చెందుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. సెప్టిక్ ట్యాంక్ లేని మరుగుదొడ్ల మురుగు నేరుగా డ్రైనేజీల్లో కలువడం వల్ల పర్యావరణ పరిరక్షణకు భంగం కలుగుతుంటుంది. ఈ సమస్యను నివారించడమే ఓడీఎఫ్ కీలక లక్ష్యం. ఈ పథకం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నాయి. రాష్ట్రంలో పురపాలక శాఖ స్కీంను పర్యవేక్షిస్తుంది. కేంద్ర సహకారంతో మొత్తంగా వ్యక్తిగత మరుగుదొడ్డికి రెండు దశల్లో మొత్తం రూ.12 వేలను అందిస్తారు. ఆగస్టు 10 నాటికి రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లు, మునిసిపాలిటీలతో ఓడీఎఫ్ లక్ష్యాలు పూర్తి చేయాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఆగస్టు 15న ఓడీఎఫ్ నగరాల ప్రకటన జరుగనుంది.

JAYASHANKAR

ఇంకా ఆరు బయటకే...!



భూపాలపల్లిలో పూర్తికాని మరుగుదొడ్డి

భూపాలపల్లి టౌన్ (జయశంకర్ జిల్లా)

ఓడీఎఫ్ లక్ష్యానికి దూరంగా నిలుస్తోంది భూపాలపల్లి నగరపంచాయతీ. దీని పరిధిలో 20వార్డులు ఉండగా 32కాలనీలు ఉన్నాయి. ఓడీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేయగా అన్ని కాలనీల నుంచి మొత్తంగా 1687దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇందులో 1636మాత్రమే నగరపంచాయతీ కమిషనర్ మంజూరు చేశారు. ఇంకా 12మంది అసలే మొదలు పెట్టలేదు. మొత్తంగా 461 మరుగుదొడ్లు పూర్తి కావాల్సి ఉంది. అయితే బిల్లుల విషయంలోను ఇబ్బందులు తప్పడం లేదు. జియోట్యాగింగ్ ద్వారా మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నప్పటికీ కొందరికి రూ.6వేల వరకే బిల్లులు వచ్చినట్లు లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

3600 మరుగుదొడ్ల నిర్మాణ పరిస్థితి ఏంటీ..?

భూపాలపల్లి నగరపంచాయతీ పరిధిలో సాధారణ జనాభా కలిగిన ఇళ్లలో ఇంకా 3600మంది మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉందని సిబ్బంది అంచనా. ఇవి ఎక్కువగా నగరపంచాయతీ పరిధిలోని హనుమాన్‌నగర్, శాంతినగర్, కాకతీయకాలనీ, ఆకుదారివాడ, సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లి, కాశీంపల్లి, జంగేడు,పుల్లూరిరామయ్యపల్లి, కుందూరుపల్లి, మహబూబ్‌పల్లి, రాజీవ్‌నగర్, వేశాలపల్లి తదితర కాలనీలు ఉన్నాయి.

భూపాలపల్లి నగర పంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణం ఇలా..

జనాభా :	59,752
ఇళ్లు:	14,260
ఓడీఎఫ్ ద్వారా మంజూరైన మరుగుదొడ్లు :	1636
నిర్మాణం పూర్తయినవి:	1072
బేస్‌మెంట్ దశలో ఉన్నవి:	308
ముగ్గుపోసి వదిలేసినవి:	141
పనులు మొదలుకానివి:	108
శానిటరీ మరుగుదొడ్లు:	7

15 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తిచేయిస్తాం

మంజూరైన మరుగుదొడ్లలో పూర్తి కాని వాటిని 15 రోజుల్లో పూర్తి చేస్తాం. ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారితో మాట్లాడి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కాంట్రాక్టర్‌కు అప్పగిస్తాం. ఈ క్రమంలో మిగిలిన మరుగుదొడ్లు పూర్తి చేస్తాం.

- రవీందర్, నగరపంచాయతీ కమిషనర్, భూపాలపల్లి



నర్సంపేట టీఆర్ఎస్ కాలనీలో పూర్తయిన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం

JANAGAON

గడువులోగా ఓడీఎఫ్ పట్టణం అనుమానమే ?

ఆంధ్రజ్యోతి, జనగామ

"ఈనెల 15లోగా జనగామ మునిసిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకోవాలి" అని ఇటీవల మునిసిపల్ శాఖ సమీక్ష సమావేశంలో మంత్రి కేటీఆర్ జిల్లా అధికారులకు సూచించారు. అయితే పథకం అమలు నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.2.26 కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటికే 300 మంది లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. మిగితా చోట్లలో పనులు జరిగినా.. బిల్లులు మంజూరు కాలేదు. ఓడీఎఫ్ లక్ష్యంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసేందుకు మరో 20 రోజుల గడువే ఉంది. దీంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరుతుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యతలను జనగామ మునిసిపాలిటీ పరిధిలో వార్డు కౌన్సిలర్లకు అప్పగించారు. ఈ క్రమంలో పాత వాటినే కొత్తగా నిర్మించినట్లుగా చూపించి, కొందరు కౌన్సిలర్లు నిధులు గుటుక్కు అనిపించారనే ఆరోపణలు ఉన్నాయి.

7 నెలలుగా పడకేసిన పథకం..

వాస్తవానికి గత ఏడు నెలలుగా జనగామ పురపాలిక పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణ పథకం అమలు పడకేసింది. ఇప్పటికే మరుగుదొడ్డి కట్టుకున్న వారికే అందని బిల్లులు.. తమకు మాత్రం తొందరగా ఎలా వస్తాయి? అనే ప్రశ్న ఎదురవడంతో ఇతరులు ఓడీఎఫ్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. ఈనేపథ్యంలో జనగామలోని పలు వార్డుల్లో నేటికీ మరుగుదొడ్ల నుంచి నేరుగా కాల్వల్లోకి మలాన్ని వదిలే పరిస్థితులే కొనసాగుతున్నాయి. పట్టణంలో మొత్తం 28 వార్డుల్లో పలుచోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. కాగా, 14 మంది అధికారులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి ఈ నెల 30లోగా 7 వార్డులను ఓడీఎఫ్ ఏలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తామని జనగామ మునిసిపల్ కమిషనర్ ఈశ్వరయ్య తెలిపారు.



బిల్లులందక అసంపూర్తిగా ఆగిపోయిన మరుగుదొడ్డి నిర్మాణ పనులు

WARANGAL URBAN

14,063 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి

వరంగల్ సిటీ (వరంగల్ అర్బన్ జిల్లా)

వరంగల్ మహానగరాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన లేని నగరంగా ఆగస్టు 10 నాటికి మార్చేందుకు బల్దియా కృషి చేస్తోంది. ఫిబ్రవరి మాసానికే లక్ష్యాలు పూర్తి కావాల్సి ఉండగా బల్దియా చేధించలేకపోయింది. అంతే కాదు ఉగాదికి విధించుకున్న మరో టార్గెట్‌ను కూడా పూర్తి చేయలేకపోయింది. బల్దియా వైఫల్యంపై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. రెండు సార్లు హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 10 నాటికి చివరి డెడ్‌లైన్‌గా విధించారు. అంతే కాదు ఓడీఎఫ్ లక్ష్యాలు పూర్తి చేయని పక్షంలో మహానగరానికి అభివృద్ధి నిధులు నిలిపివేస్తామని స్పష్టం చేశారు. దీంతో బల్దియా అధికారులు మళ్లీ ఓడీఎఫ్ లక్ష్యాల పూర్తికి కసరత్తు చేసి ఆ మేరకు నిర్మాణాలను పూర్తి చేసే దిశగా సాగుతున్నారు.

17,824 దరఖాస్తులు..

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం 17824 దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో ఇప్పటికి 14063 మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగాయి. ఇంకా 3761వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు జరగాల్సి ఉంది. 50 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు రూ.5 లక్షల నామినేషన్ పనుల నజరానాను ఇటీవలే మేయర్ నన్నపునేని నరేందర్ ప్రకటించారు. దీంతో కాంట్రాక్టర్లు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల వేగాన్ని పెంచారు. ఈ నెల 28వ తేదీ నుంచి మూడు రోజుల వ్యవధిలో నాలుగు వేల వరకు నిర్మాణాలు జరగడమే ఇందుకు నిదర్శనం.

ఇన్‌సానిటరీ టాయిలెట్లే సవాల్

ఇక ఇన్‌సానిటరీ టాయిలెట్లు ఆరు వేలకు పైగానే ఉన్నాయి. వీటన్నింటికి బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు. ఓడీఎఫ్‌గా వరంగల్ ప్రకటితం కావాలంటే ఇన్‌సానిటరీ లక్ష్యాలు కూడా పూర్తవ్వాల్సి ఉంది. ఈ దశలో వ్యక్తిగత మరుగుదొడ్ల కంటే ఇన్‌సానిటరీ లక్ష్యాలే బల్దియాకు సవాల్‌గా మారాయి. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యం పూర్తి అయినా వరంగల్ నగరం ఓడీఎఫ్‌గా ప్రకటితం అయ్యే అవకాశం లేదు. ఇన్‌సానిటరీ లక్ష్యాలు కూడా పూర్తవ్వాల్సి ఉంది. నోటీసులు జారీ చేసినా కొందరు యజమానులు స్పందించడం లేదు. ఈ క్రమంలో వీరిపై కఠిన చర్యలకు బల్దియా సిద్ధమవుతోంది. విద్యుత్, నీటి సరఫరా కూడా బంద్ చేస్తామని ఇప్పటికే ప్రకటించిన క్రమంలో ఆ దిశగా చర్యలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఎలాగైనా లక్ష్యాలు సాధించి మంత్రి కేటీఆర్ దృష్టిలో ఉన్న అసంతృప్తిని చెరిపివేయాలనే సంకల్పంతో మేయర్ నన్నపునేని నరేందర్, కమిషనర్ శృతి ఓఝాలు నిర్మాణాల లక్ష్యాల పూర్తికి కృషి చేస్తున్నారు.



వ్యక్తిగత మరుగుదొడ్డి

లక్ష్యం ఛేదించిన నర్సంపేట

నర్సంపేట(వరంగల్ రూరల్ జిల్లా)

వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేట(నగర పంచాయతీ) ఓడీఎఫ్ దిశగా అడుగులు వేస్తోంది. వందశాతం పూర్తయిన మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపడంతో కేంద్ర ప్రభుత్వం నర్సంపేటను ఓడీఎఫ్ సిటిగా ప్రకటించింది. వచ్చే ఆగస్టు 15న ఓడీఎఫ్ సర్టిఫికెట్‌ను నగర పంచాయతీ కమిషనర్, చైర్మన్‌లకు అందజేయనుంది. జిల్లాలోని 14మండలాల్లో 279గ్రామపంచాయతీలు, నర్సంపేట, పరకాలలో నగర పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 172 పంచాయతీలో పాటు నర్సంపేట, పరకాల నగర పంచాయతీలకు 29500 వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో నర్సంపేట పట్టణానికి 1516 మరుగుదొడ్లను కేటాయించింది. మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలు వెంటవెంటనే పూర్తి చేయించడానికి జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌తో పాటు డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, ఇతర అధికారులు, నర్సంపేట కమిషనర్‌తో కలిసి గ్రామసభలు నిర్వహించి ప్రజలను చైతన్య పర్చారు. నిర్మానాలు సకాలంలో పూర్తిచేయించారు.



బహిరంగ మలవిసర్జనకు పాల్పడితే రూ.500జరిమాన అని గోడపై రాయించిన పేయింటింగ్ దృశ్యం

77 దరఖాస్తుల తిరస్కరణ

నర్సంపేటకు మరుగుదొడ్లు మంజూరైన విషయం తెలుసుకున్న పట్టణంలోని 20వార్డులకు చెందిన 1728మంది మరుగుదొడ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో మరుగుదొడ్లు ఉండి మళ్లీ దరఖాస్తు చేసుకున్న 77మంది దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 1516మరుగుదొడ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసి నర్సంపేట ఓడీఎఫ్‌గా ఎంపిక కావడానికి నగర పంచాయతీ కమిషనర్ మల్లికార్జునస్వామి కృషి చేశారు.

WARANGAL RURAL

పనుల ఊసే లేదు

పరకాల(వరంగల్ రూరల్ జిల్లా): వరంగల్ రూరల్ జిల్లాలోని పరకాల నగరపంచాయతీ ఆధ్వర్యంలో 20 వార్డులు ఉండగా 30వేలకు పైబడి జనాభా ఉంది. ఇందులో 1008మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకోగా అందులో నుండి 868మందిని ఎంపిక చేశారు. ఇందులో కేంద్రప్రభుత్వం ప్రతి లబ్దిదారునికి రూ. 8వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 4వేలు మొత్తం రూ. 12వేలను చెల్లించన్నారు. ఆగస్టు 1వ తారీఖు వరకు మరుగుదొడ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలని అధికారులు చెబుతున్నప్పటికీ 230 మరుగుదొడ్లను పూర్తి చేయగా 165 మరుగుదొడ్లు వివిధ స్టేజీలలో నిర్మాణాలు జరుగుతున్నాయి. నేటి వరకు పనులు ప్రారంభించని లబ్ధిదారులు 65 మంది ఉన్నారు. అధికారులు నేరుగా ఈ కుటుంబాలను కలిసి పనులు ప్రారంభించినప్పటికీ వారంలో పూర్తి చేయడం కష్టమే.

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : --------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------- : ఆఫ్ఘనిస్తాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరతనాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్
సమాధానం: బి

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంథి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సాం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సాం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఎఎ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్‌ఎ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఎఎ - ఎన్‌సిఆర్‌ఎ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఎఎ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్‌ఎ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మదురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హర్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాబాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాఫికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సార్వభౌమత్వం కింద ఉంటూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామాన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) డి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) డి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబీసీలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, ధోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిప్లొమా / డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.

ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.

ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్ -ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.

చుక్కలు కలపండి




దారి కనుక్కోండి




చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

రంగులు వేయండి



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I could-n't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	


ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క.
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

'బతుకమ్మ' చీరల పంపిణీకి ఏర్పాట్లు

తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలకు పంపిణీ

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి జయేష్ రంజన్

వరంగల్ రూరల్ : బతుకమ్మ పండుగ సందర్భంగా తెల్లరేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ సెప్టెంబర్ 28వ తేదీ నుంచి ఉచితంగా చీరలు పంపిణీ చేయనున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి జయేష్ రంజన్ తెలిపారు. మంగళవారం చీరల పంపిణీ, నేషనల్ హ్యాండ్లూమ్ డే నిర్వహణపై చేనేత జౌళిశాఖ డైరెక్టర్ శైలజా రామయ్యర్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 సంవత్సరాల వయసు కలిగి తెల్లరేషన్ కార్డులు ఉన్న మహిళలకు చీరలు పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో 95 లక్షల మంది తెల్లరేషన్ కార్డుదారులు ఉన్నట్లు ప్రాథమిక అంచనా వేశామన్నారు. చేనేత చీరలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు సిరిసిల్ల మగ్గాలపై 100 రకాల డిజైన్స్ చీరల తయారీ జరుగుతుందని తెలిపారు. చీరలను నిల్వ చేసేందుకు జిల్లాస్థాయి, గ్రామస్థాయిలో గోడౌన్‌లను గుర్తించాలన్నారు. చీరల పంపిణీకి గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, ఎస్‌హెచ్‌జీ సంఘాలతో విలేజ్ లెవల్ ఆర్గనైజేషన్ గ్రూప్‌లను ఏర్పాటు చేయాలన్నారు. చీరల పంపిణీ సమయంలో తెల్ల రేషన్ కార్డుదారులను డీలర్లు గుర్తించాలన్నారు. చీరల పంపిణీ కార్యక్రమానికి నోడల్ అధికారిని నియమించాలన్నారు.

వరంగల్ రూరల్ కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ మాట్లాడుతూ బతుకమ్మ సందర్భంగా చీరల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. జిల్లాలో 18 ఏళ్ల పైబడిన తెల్లరేషన్ కార్డుదారులు 2,44,136 మంది మహిళలున్నారని తెలిపారు. చేనేతలక్ష్మి పథకంపై ప్రచారం కల్పించి ఉద్యోగులను సభ్యులుగా చేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

నేషనల్ హ్యాండ్లూమ్ డేను నిర్వహించాలి

7వ తేదీ నేషనల్ హ్యాండ్లూమ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి జైయేష్ రంజన్ అన్నారు.

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి

జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జయుడు

నల్లబెల్లి : శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం చిన్ననాటి నుంచే ప్రయత్నించాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్. వీఎం జయుడు అన్నారు. మంగళవారం మండలంలోని మూడుచెక్కలపల్లెలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాల విజ్ఞాన మేళ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్య జీవితంలో ఉన్న సైన్స్‌ను, పాఠ్యాంశంలో ఉన్న సైన్స్‌ను అవగాహన చేసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ప్రతి విషయాన్ని హేతుబద్ధంగా ఆలోచించాలన్నారు. జన విజ్ఞాన వేదిక రెండు రోజులు నిర్వహించే బాలవిజ్ఞాన మేళాను సద్వినిమోగం చేసుకోవాలన్నారు. మేళా కన్వీనర్ వేల్పుల రాజు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే మేళాలో గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, మ్యాజిక్, సంగీతం, నృత్యాలు, నాటికల మెళకువలు నేర్పబడుతాయన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితమే భవిష్యతుకు సోపానమన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం రమాదేవి అధ్యక్షత వహించగా, వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి యండి. రాయబోస్, బాధ్యులు పెండెం భాస్కర్, రాచకట్ల రవి, రామంచ భిక్షపతి, ఇంద్రసేనా రెడ్డి, సదాశివుడు, కుమారస్వామి, సుమలత, సురేష్, శేఖర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
Cinetown సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
లక్ష్మీ కళామందిర్ 70 ఎ/సి - అల్వాల్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Big Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Big Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
Miraj Cinemas మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
వెంకటేశ్వర - మంచిర్యాల
రాజేష్ - గోదావరిఖని
మహేశ్వరి - కొత్తగూడెం
భద్రాద్రి - భువనగిరి
నటరాజ్ - జగిత్యాల
వెంకటరమణ - జడ్చర్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,8.45,8.45,9.30,12.15, 12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Big Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Big Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
Miraj Cinemas మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN MULTIPLEX KUKATPALLY - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.00,915
Cinetown - మియాపూర్ 11.00,6.15
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
సాయిరంగా ఎ/సి - మియాపూర్
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదూర్‌పుర
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మీ ఎ/సి - మరిపెడ
వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా
శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మీ 70 ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి
కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మీ 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మీ - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్
సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆర్టీసీని లాభాల బాటపట్టిస్తాం

● రాష్ట్రంలోని 96డిపోల్లో 40డిపోలు లాభాల్లో నడుస్తున్నాయి ● రూ.60కోట్లతో ప్రతీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పిస్తాం.. ● రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



నర్సంపేట డిపో సమావేశంలో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

నర్సంపేట : ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించి నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీని లాభాల బాట పట్టించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. నర్సంపేట డిపోలో భద్రతావనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం రాజధాని బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 96 డిపోల నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. 10వేల బస్సులు నడుపుతూ ప్రతీ రోజు 90లక్షల మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నామన్నారు. ఏ ముఖ్యమంత్రి కేటాయించని విధంగా బడ్జెట్‌లో చంద్రశేఖర్‌రావు వెయ్యి కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ.350కోట్లతో 1400 బస్సులు, 236 వజ్ర మినీ బస్సులను కొనుగోలు చేశామన్నారు.

అంకితభావంతో సేవలు..

సంస్థలో పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు అంకితభావంతో పని చేస్తుండడంతో రాష్ట్రంలోని 96డిపోలకు గాను 40డిపోలు లాభాల్లో నడుస్తున్నట్లు మంత్రి చెప్పారు. ప్రతీ రోజు 10వేల బస్సులు నడుపుతున్నందుకు సంస్థకు 10కోట్ల ఆదాయం వస్తే 11కోట్ల ఖర్చువుతుందన్నారు. సంస్థకు కోటి రూపాయల నష్టం వస్తున్నా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం కోసం సంస్థ పాటుపడుతుందన్నారు. అనేక ప్రాంతాల్లో బడిపిల్లలను ఉచిత బస్‌పాస్ ద్వారా బస్సుల్లో పంపిస్తూ తల్లిదండ్రులు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారన్నారు. దీంతో సంస్థకు కొంత నష్టం వస్తోందన్నారు. ప్రతీఒక్కరు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ప్రజలను చైతన్యపరిచి, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చూడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బస్సులు నడవని గ్రామాలు 1200 ఉంచి 1300 ఉన్నట్లు పేర్కొన్నారు. రోడ్ల సౌకర్యం లేకనే ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించలేకపోతున్నా మన్నారు. సర్పంచ్‌లు, అధికారులు రోడ్ల సౌకర్యం కల్పించిన గ్రామాలకు బస్సు సర్వీస్‌లను నడిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రూ.60కోట్లతో రాష్ట్రంలోని ప్రతీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు బస్టాండ్‌ల అభివృద్ధికి నిధులను కేటాయించాలని కోరుతూ లేఖలు రాశామన్నారు. కొంతమంది అందించిన నిధులతో పనులు సాగుతున్నాయన్నారు. సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరిక మేరకు నర్సంపేట డిపోకు 10పల్లె వెలుగు బస్సులను కేటాయిస్తామని మంత్రి మహేందర్‌రెడ్డి హామినిచ్చారు.

హరితహారం పథకానికి అనూహ్య స్పందన..

ముఖ్యమంత్రి చేపట్టిన హరితహారం పథకానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చురుకుగా సాగుతోందన్నారు. ప్రతీ గ్రామంలో 40వేల నుంచి 50వేల మొక్కలను నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హరితహారం పథకం కింద అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి మొక్కలు నాటాలన్నారు. అడవులు ఉన్న చోటే వర్షాలు కురుస్తాయని అన్నారు.

ప్రమాదరహిత డ్రైవర్లను సన్మానించిన మంత్రి, పెద్ది..

ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఆర్టీసీ బస్సులు నడిపిన వరంగల్ రీజన్ పరిధిలోని 33మంది డ్రైవర్లను మంత్రి మహేందర్‌రెడ్డి, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి శాలువలు కప్పి జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ భద్రమ్మ, రీజనల్ మేనేజర్ సూర్యకిరణ్, నర్సంపేట డిపో మేనేజర్ విజయరావు, తొర్రూరు డిపో మేనేజర్ ఏసోబు, నర్సంపేట నగర పంచాయతీ ఛైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, మునిగాల వెంకట్‌రెడ్డి, నాయిని నర్సయ్య, గోగుల రాణాప్రతాప్ రెడ్డి, గుంటి కిషన్, కామగోని శ్రీనివాస్, దార్ల రమాదేవి, పుట్టపాక కుమారస్వామి, నాగిశెట్టి ప్రసాద్, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, బండి ప్రవీణ్, మందుల శ్రీనివాస్‌తో పాటు ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


రాజధాని బస్సును ప్రారంభిస్తున్న మహేందర్‌రెడ్డి, పెద్ది

కలెక్టరేట్‌లో అధికారుల కోసం ..

వరంగల్ రూరల్: కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వో, ఆర్డీవోలు అందుబాటులో లేకపోవడంతో వారిని కలిసి సమస్యలు వివరించుకునేందుకు వచ్చిన ప్రజలు పడిగాపులు కాశారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం వరకు కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, జేసీ ఎం.హరిత, డీఆర్‌వో హరిసింగ్, ఆర్‌డీవో మహేందర్ జీలు వారి కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో లేరు. వీరంతా జిల్లాలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉదయం వెళ్లారు. అధికారులు లేకపోవడంతో వారంతా కలెక్టరేట్ ప్రాంగణంలోనే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుమారు 5 గంటల పాటు వేచి చూసి రాకపోవడంతో ప్రజలు తిరిగి ఇంటి మార్గం పట్టారు.


చెట్టు దిమ్మపై కూర్చున్న బాధితులు

కొమ్మ కొమ్మకు పిట్ట గూళ్లు


నెక్కొండ మండల పెద్దకొర్పోలులో ఒకే కొమ్మకు పదుల సంఖ్యలో పిట్టగూళ్లు

నెక్కొండ: అడవులు అంతరించి పోవడంతో పిట్టగూళ్ళు కనుమరుగు కాగా నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ చిన్నకొర్పోల్ గ్రామాల మధ్య ఉన్న గై సురేందర్ వ్యవసాయ భూమిలో ఒక చెట్టుకు పిట్టలు అరుదైన అల్లికతో వందల సంఖ్యలో పిట్టగూళ్ళు పెట్టాయి. ఈ అరుదైన దృశ్యాన్ని విద్యార్థులు, యువత వింతగా చూస్తున్నారు. పట్టణాల్లోని పార్కుల్లో కృత్రిమంగా ఏర్పాటు చేసిన పిట్టగూళ్లను చూసిన విద్యార్థులు పల్లెల్లో సహజంగా ఉన్న గూళ్లను చూసి ఆశ్చర్యానికి లోనవుతున్నారు.